# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గలలో,మండలలో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :499 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12 సోమవారం 21 అక్టోబర్ 2024

Digital Edition


## భాజపాకు దత్తపుత్రుడు జగన్..

### దోచుకుని పై ఉన్న శ్రద్ధ విద్యార్థుల సంక్షేమంపై పెట్టలే"



ప్రజా గొంతుక డెస్క్ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని అప్పటి జగన్ ప్రభుత్వం నీరుగార్చిందని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా జగన్పై తీవ్ర విమర్శలు గుప్పించారు.వైఎస్ఆర్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఫీజు రీయింబర్స్మెంట్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేశారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపి, ఎంతో మందిని ఇంజినీర్లు, డాక్టర్లుగా తీర్చిదిద్దిన గొప్ప పథకం అది అలాంటి పథకాన్ని జగన్ నీరుగార్చారు. విద్యార్థులకు చెల్లించాల్సిన రూ.3500 కోట్లు పెండింగ్లో పెట్టడం సిగ్గుచేటు. బకాయిలు చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడారు. జగన్ హయాంలో విద్యార్థుల తల్లిదండ్రులను మనోవేదనకు గురిచేశారు. దోచుకుని దాచుకోవడంపై ఉన్న శ్రద్ధ, విద్యార్థుల సంక్షేమంపై పెట్టలేదు" అని షర్మిల పేర్కొన్నారు.మతాలకు అనుకూలంగా ఉండే భాజపాను వైఎస్ఆర్ వ్యతిరేకిస్తే.. జగన్ మాత్రం అదే పార్టీకి దత్తపుత్రుడిగా మారారు. కాషాయ పార్టీతో చెట్టా పట్టాలు వేసుకొని తిరిగారు. అలాంటి వాళ్లకు వైఎస్ఆర్ ఆశయాలు గుర్తు లేవు. ఆయన ఆశయాలకు జగన్ వారసుడు అవుతారని అనుకోవడం పొరపాటే. వైకాపా మహా పాపం చేసింది" అని షర్మిల వ్యాఖ్యానించారు. పెండింగ్లో ఉన్న బకాయిలను రిలీజ్ చేయాల్సిన బాధ్యత ప్రస్తుత ప్రభుత్వంపై ఉందని.. వెంటనే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## విశాల్ ఆసక్తికర వ్యాఖ్యలు

ప్రజా గొంతుక డెస్క్ తమిళగ వెట్రి కళగం పార్టీతో రాజకీయాల్లోకి అడుగుపెట్టిన తమిళ నటుడు విజయ్ వచ్చే ఏడాది జరగనున్న తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలకు సిద్ధమవుతున్నారు. ఈ క్రమంలోనే త్వరలోనే తొలిసారి బహిరంగ సమావేశం నిర్వహించనున్నారు. ఈ ర్యాలీ గురించి తాజాగా మరో నటుడు విశాల్ స్పందిస్తూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. విజయ్ సభపై తాను ఆసక్తిగా ఉన్నానని, పిలవకపోయినా తాను అక్కడికి వెళ్తానని అన్నారు.చెన్నైలో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న విశాల్ మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా 'విజయ్ పొలిటికల్ ర్యాలీకి హాజరవుతున్నారా?' అంటూ విలేకరులు అడిగిన ప్రశ్నకు ఆయన బదులిచ్చారు. "నాకు ఓటు హక్కు ఉంది. విజయ్ తన తొలి ప్రసంగంలో ఎలాంటి హామీలు ఇస్తారనేది ఒక ఓటరుగా తెలుసుకోవాలనుకుంటున్నా. ప్రస్తుతమున్న రాజకీయ నాయకుల కంటే భిన్నంగా విజయ్ ఆలోచనలు ఎలాఉన్నాయోచూడాలనుకుంటున్నా. దీనికి నాకు ఆహ్వానం అవసరం లేదు. టీవీలో చూడటం కంటే సభకు వెళ్లి సాధారణ ప్రజల మధ్య ఒకడిగా నిలబడి తెలుసుకుంటే. ఇంకా బాగుంటుందనేది నా అభిప్రాయం" అని విశాల్సందర్భంగా విజయ్ టీవీకే పార్టీలో తాను చేరినట్లు వస్తున్న ఊహాగానాలను విశాల్ కొట్టిపారేశారు. "ఈ ప్రశ్నకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. ముందు విజయ్ను తన తొలి సభను విజయవంతంగా నిర్వహించనివ్వండి. ఆయన మేనిఫెస్టో ఎలా ఉందో తెలుసుకుందాం. దానికి (పార్టీలో చేరడానికి) ఇంకా సమయం ఉంది" అని తెలిపారు.



## అమరులైన పోలీస్ కుటుంబాలకు

# రూ.కోటి పరిహారం

ప్రజా గొంతుక డెస్క్ శాంతి భద్రతలు, నిఘా విషయంలో తెలంగాణ పోలీసుల పాత్ర కీలకమని సీఎం రేవంత్రెడ్డి అన్నారు. హైదరాబాద్లోని గోషామహల్ స్టేడియంలో నిర్వహించిన పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసుల పాత్ర ఎనలేనిదన్నారు. అమరులైన వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని చెప్పారు. విధి నిర్వహణలో మరణించిన అధికారులను గుర్తు చేసుకోవడం అందరికీ స్ఫూర్తిదాయకమని చెప్పారు. అమరులైన కానిస్టేబుల్, ఏఎస్సై కుటుంబాలకు రూ.కోటి పరిహారం ఇస్తామని సీఎం రేవంత్రెడ్డి ప్రకటించారు. అమరులైన ఎస్సై, సీఐ కుటుంబాలకు రూ. కోటి 25 లక్షలు.. డీఎస్పీ, ఏఎస్పీ కుటుంబాలకు రూ.కోటి 50 లక్షలు.. ఎస్పీ, ఐపీఎస్ కుటుంబాలకు రూ.2 కోట్ల పరిహారం ఇస్తామన్నారు. శాశ్వత అంగవైకల్యం పొందిన పోలీసులకు పరిహారం ఇస్తామని ప్రకటించారు."పోలీసు సిబ్బంది పట్ల నాకు ప్రత్యేక అభిమానం ఉంది. పోలీసులు, వారి కుటుంబాలు ఆత్మగౌరవంతో జీవించాలి. ఎవరి ముందో చేయి చాచే పరిస్థితి తెచ్చుకోవద్దని కోరుతున్నా. విమర్శలకు అవకాశం ఇవ్వొద్దని కోరుతున్నా. విధి నిర్వహణలో పోలీసులకు ఎలాంటి లోటు లేకుండా చర్యలు తీసుకుంటాం. వారి ఖర్చులు, ఇతర ఏర్పాట్లకు నిధులు కేటాయిస్తాం. నేరగాళ్లు సరికొత్త విధానాలతో ముందుకొస్తున్నారు. పెరుగుతున్న ఆధునిక సాంకేతికత ద్వారా నేరాలు చేస్తున్నారు.తెలంగాణ పోలీసుల విధానాలను ఇతర రాష్ట్రాలు పాటిస్తున్నాయి. మన ఫోరెన్సిక్ ల్యాబ్ అనేక రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోంది. మన సైబర్ క్రైమ్ విభాగం దేశంలోనే గొప్పదని కేంద్ర హోంశాఖ అభినందించింది. ఇవాళ డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తోంది. డ్రగ్స్ వల్ల పంజాబ్ అనేక కష్టాలు ఎదుర్కొంటోంది. మాదకద్రవ్యాల వినియోగం రాష్ట్రంలో క్రమంగా పెరుగుతోంది. వీటి నివారణకు రాష్ట్రంలో టీజీన్యాబ్ను ఏర్పాటు చేశాం. ఏఐ పరిజ్ఞానంతో ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించేవారిని గుర్తిస్తున్నాం. నేరస్థులను కఠినంగా శిక్షించేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. శాంతిభద్రతలను చేతుల్లోకి తీసుకోవద్దని ప్రజలను కోరుతున్నాం.




విధి నిర్వహణలో అమరులైన పోలీసు కుటుంబాలకు కోటి పరిహారం





## నో ఫ్లై లిస్టులో

### బాంబు బెదిరింపు నిందితులు



ప్రజా గొంతుక డెస్క్.అక్టోబర్ 14వ తేదీ నుంచి నేటి వరకూ కొన్ని విమానాలకు బాంబు బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే.. దాదాపు 100కు పైగా బెదిరింపులు రాగా.. తాజాగా ఖలిస్థానీ ఉగ్రవాది పన్నూ ఎయిర్ ఇండియా ప్రయాణికులను హెచ్చరించాడు. నవంబర్ 1 నుంచి 19 వరకూ ఆ సంస్థకు చెందిన విమానాల్లో ప్రయాణించవద్దని ప్రకటించాడు. ఇలాంటి బెదిరింపులకు పాల్పడే వారిపై కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కీలక నిర్ణయం తీసుకున్నారు.ఎయిర్ క్రాఫ్ట్ సెక్యూరిటీ నిబంధనల్ని సవరిస్తామని తెలిపారు. అలాగే బాంబు బెదిరింపులకు పాల్పడే వారిని ఇకపై విమానంలో ప్రయాణించకుండా నో ఫ్లై లిస్ట్ లో చేర్చుతామని ప్రకటించారు. సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడిన ఆయన.. బెదిరింపులకు పాల్పడటం కూడా శిక్షార్హమైననేరంగాపరిగణిస్తామన్నారు. ప్రయాణికుల భద్రతే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యత అని తెలిపారు. శిక్ష, జరిమానాలకు సంబంధించిన నిబంధనలు ఉంటాయని స్పష్టం చేశారు. ఇకపై విమానయాన సంస్థలు, సంబంధిత శాఖ అధికారులు ప్రోటోకాల్ ను అనుసరిస్తాయని చెప్పారు.ఇలాంటి బెదిరింపులను చాలా సున్నితమైన అంశంగా పరిగణించాలని, వాటిని ఒక పద్ధతిలో పరిష్కరించాలని మంత్రి రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. సేఫ్టీ ఆఫ్ సివిల్ ఏవియేషన్ చట్టం 1982కి వ్యతిరేకంగా జరుగుతున్న చట్టవిరుద్ధమైన కార్యకలాపాలను అణచివేసేలా సవరణలు చేయాలని భావిస్తున్నామని, ఇందుకోసం ఇతర మంత్రిత్వ శాఖలతో కూడా సంప్రదింపులు జరుపుతున్నట్లు తెలిపారు. బెదిరింపుల కారణంగా గతవారం 8 విమానాలను దారిమళ్లించాల్సి వచ్చిందని, అలా చేయడం అంత సులభమైనది కాదన్నారు. బాంబు బెదిరింపులకు పాల్పడిన వారిని గుర్తించేందుకు దర్యాప్తు జరుగుతోందని మంత్రి తెలిపారు.

## డివిజన్‌కు ఒక విద్యుత్ అంబులెన్స్

ప్రజా గొంతుక డెస్క్ హైదరాబాద్ మహానగరంలో 57 సబ్ డివిజన్ లుఉన్నాయని, ప్రతి డివిజన్ కు ఒక వాహనాన్నికేటాయిస్తున్నామని డిప్యూటీ సీఎం తెలిపారు.రోజురోజుకు పెరుగుతున్న విద్యుత్ డిమాండ్,వినియోగదారుల సంఖ్యకు అనుగుణంగా సేవలనువిస్తరిస్తున్నామని చెప్పారు. ఎక్కడైనా అంతరాయంఏర్పడితే తక్షణమే సిబ్బంది అవసరమైన యంత్రపరికరాలతో పూర్తిస్థాయిలో స్వల్ప వ్యవధిలోనేపునరుద్ధరణ చేపడతారని భరోసా ఇచ్చారు. ప్రతివాహనంలో ఒక అసిస్టెంట్ ఇంజనీర్, ముగ్గురు లైన్స్‌సిబ్బంది అవసరమైన మెటీరియల్తో సిద్ధంగా ఉంటారనితెలిపారు. ప్రతి వాహనము లో థర్మో విజన్ కెమెరాలు,పవర్ రంపము మిషన్, నిచ్చెనలు, ఇన్సులేటర్లు,కండక్టర్లు, కేబుల్స్ అవసరమైన అన్ని భద్రతా పరికరాలుఉంటాయన్నారు. ఈ వాహనంలో ఎర్త్ రాడ్లు, హెల్మెట్‌వంటి అన్ని భద్రతా పరికరాలు ఉంటాయని చెప్పారు.వాహనాలు ట్రాన్స్ఫార్మర్లను లాగ కలిగే సామర్థ్యాన్నికలిగి ఉంటాయని, ఫలితంగా సిబ్బంది వాటిని తక్కువసమయంలో తరలించడానికి మరియు మార్చడానికిఅవకాశం ఏర్పడుతుందన్నారు.టీజీఎఐఎంఎస్ యాప్ టీజీఎఐఎంఎస్ యాప్ అత్యవసర ప్రదేశాన్ని గుర్తించడంలో సహాయపడుతుందని డిప్యూటీ సీఎం తెలిపారు. సిబ్బంది అవసరమైన ప్రదేశానికి వేగంగా చేరుకోవడానికి ఉపయోగపడుతుందన్నారు.



అందుబాటులోకి ఎలక్ట్రికల్ ఎమర్జెన్సీ వెహికల్స్ ప్రారంభించిన ఉపముఖ్యమంత్రి భట్టి

## రాష్ట్రంలో నిఘా వ్యవస్థ పని చేస్తున్నదా?

ప్రజా గొంతుక డెస్క్ రాష్ట్రంలో దేవాలయాలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని బీజేపీ నేతలు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను కోరారు. ఎంపీలు ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రఘునందన్‌రావు, బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి తదితరులు గవర్నర్‌ను కలిశారు. రాష్ట్రంలో నిజాం పరిపాలన జరుగుతున్నది. హిందూ దేవాలయాపలై దాడులు జరిగితే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. అనంతరం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. ధార్మిక సంఘాల నేతలపై కేసులు పెడుతున్నారని ఆరోపించారు. వాటిని ఎత్తివేసేలా చూడాలని కోరారు. తెలంగాణలో అసలు నిఘా వ్యవస్థ పనిచేస్తున్నదా అని ప్రశ్నించారు. దేవాలయాలపై దాడులు జరుగుతుంటే సీఎం స్పందించరా? అని నిలదీశారు.

# షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనానికి శంకుస్థాపన

హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం
విశిష్ట అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు
చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్య,
బక్కని నరసింహులు

ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో



షాద్ నగర్‌లో ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం, ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, భీష్మ కిష్టయ్య, బక్కని నరసింహులు, కేశంపేట మాజీ జడ్పీటీసీ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి, హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దాతల సహకారంతో భవన నిర్మాణానికి పునాది వేయబడినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు, పూర్వ విద్యార్థులు, కళాశాల విద్యార్థులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దమ్మపేట ప్రభుత్వ హాస్పిటల్లో ఈసీజీ,ఎక్సరే ఏర్పాటు చేయాలి

**ఆదివాసీ నాయకులు తంబళ్ల రవి**

**ప్రజా గొంతుక అక్టోబర్ 21 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి**



అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండల కేంద్రంలో గల గవర్నమెంట్ హాస్పిటల్ లో ఈసీజీ మరియు డిజిటల్ ఎక్సరే ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ వైద్య అధికారికి వినతి పత్రం అందజేసిన ఆదివాసి నాయకులు తంబళ్ల రవి.ఈ సందర్భంగా మాట్లాడుతూ దమ్మపేట చుట్టు పక్కల ఏజెన్సీ ప్రాంత నుంచి సుమారు 30,40 గ్రాముల ప్రజలు వైద్య నిమిత్తం దమ్మపేట ప్రభుత్వాసుపత్రికి వస్తూ ఉంటారు అని ఈసీజీ,ఎక్సరే మరియు డిజిటల్ ఎక్సరే లేకపోవడం వల్ల దూరపు ప్రాంతాలకు వెళ్లసలసి వస్తుంది అని,ఎమర్జెన్సీ టైంలో ఉపయోగపడే ఈసీజీ ఎక్సేలు ఇక్కడ లేకపోవడం వల్ల కొత్తగూడెం వెళ్లేసరికి ఎన్నో ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నయని.కావున ఈ సమస్యను దృష్టిలో ఉంచుకొని పై అధికారులతో మాట్లాడి వైద్య పరికరాలు ఏర్పాటు చేయగలరని ఆదివాసీ నాయకులు తంబల్ల రవి డిమాండ్ చేశారు.

# టౌన్ పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన వైరా ఏసిపి ఏఆర్ రెహమాన్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వైరా ఏసీపీ ఏ ఆర్ రెహమాన్ మధిర టౌన్ పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసి కెమెరాలు, సిబ్బంది పనితీరును పరిశీలించారు. దీనితో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరస్తి,చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై ఏసీపీ రికార్డులను తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను తనిఖీ చేశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర ముందస్తూ సమాచారాన్ని సేకరించడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని వారు ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని స్టేషన్ అధికారులు సిబ్బందికి సూచించారు.

# ఉద్యమ కళాకారుల సదస్సుని విజయవంతం చేయాలి

ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల కోఆర్డినేటర్ వైద్యుల రజిత

ప్రజా గొంతుక ప్రతినిధి: శాయంపేట అక్టోబర్21



ఈ నెల 28న వరంగల్ లో జరిగే ఉద్యమ కళాకారుల సదస్సుని, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఉత్తర తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ వైద్యుల రజిత ఉద్యమ కళాకారులకి పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్రం కోసం ఉద్యమ సమయంలో కళాకారులు ఎంతో శ్రమించారాని అన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక కళాకారులని పట్టించుకోలేదని, కళాకారులకి ఎలాంటి న్యాయం కూడా చేయలేదని అన్నారు. అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కళాకారుల ఉద్యమాలతో గద్దెనెక్కి,10 ఏళ్లు పరిపాలన చేసి కళాకారులని గుర్తించకుండా తుంగలో తొక్కారని మండిపడ్డారు.మన కళాకారుల హక్కుల సాధన కోసం ఉద్యమించాల్సిన అవసరం ఏర్పడిందని కళాకారులకి సూచించారు. తెలంగాణ సాంస్కృతిక ఉద్యమ కళాకారులకు 1000 ఉద్యోగాలు ఇవ్వాలి, రాష్ట్రంలో ఉన్న అన్ని రంగాలలో కళాకారులకి ఎస్సీ, ఎస్టీ,బీసీ,మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా షరతులు లేకుండా 10,00000 లక్షల రుణాలు మంజూరు చేయాలని,వృత్తి సంచార సాంప్రదాయ కళాకారులకి ఉపాధి కల్పన గుర్తింపు కార్డు ఇవ్వాలని నిరుపేద కళాకారులకు ఇందిరమ్మ ఇల్లు కట్టించాలని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ కార్యక్రమాన్ని నిర్వహించుకొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ కళాకారుల ఫోరం కన్వీనర్ ఎల్లా పోశెట్టి,ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు.

# విలేకరులపై జరిగిన దాడిని ఖండిస్తున్న ఎర్రుపాలెం యాక్టివ్ ప్రెస్ క్లబ్ సభ్యులు,

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో , ఆదాబ్ పేపర్ విలేఖరి సుదర్శన్ పై ఆయుధాలతో దాడి చేసిన సంఘటన పై ఎర్రుపాలెం మండల కేంద్రంలో యాక్టివ్ ప్రెస్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా యాక్టివ్ ప్రెస్ క్లబ్ మండల అధ్యక్షులు మేకల రమేష్ మాట్లాడుతూ మా తోటి విలేకరిపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇలాంటివి ఇంకోసారి జరక్కుండా చూసే బాధ్యత ప్రభుత్వం పై ఉందని దయచేసి ప్రభుత్వ పెద్దలు ఈ విషయంపై లోతైన అధ్యయనం చేసి దాడి చేసిన వారిని వెంటనే అరెస్టు చేసి వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా రమేష్ అన్నారు ఈ కార్యక్రమంలో అక్షర విజేత విలేఖరి వేల్పుల మెహంత్ బాబు నేటి వెలుగు విలేఖరి బొబ్బిళ్ళపాటి క్రిస్టోఫర్ ప్రజా ప్రతిభ విలేకర్ సకుర్తి ముత్యాలరావు తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అమరవీరుల కుటుంబాలకి ఎప్పుడు అండగా ఉంటాం

ఘనంగా పోలీస్ సంస్మరణ దినోత్సవం
అమరవీరుల కుటుంబాలను పరామర్శించిన
రామగుండం కమిషనర్ ఎం శ్రీనివాసులు
ఐపిఎస్( ఐజి)



ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా సోమవారం రామగుండం కమిషనరేట్ ఆవరణలో ఏర్పాటు చేసిన పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ముఖ్య అతిథిగా రామగుండం పోలీస్ కమిషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్., (ఐజీ) మంచిర్యాల కలెక్టర్ దీపక్ పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్. పోలిస్ గౌరవందనం తీసుకుని, వివిధ సంఘటనలో ఉగ్రవాదులచే, అసాంఘిక శక్తులచే పోరాడి అసువులు బాసిన అమరవీరుల పేర్లను స్మరించుకుంటూ వారి జ్ఞాపకార్థం వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆశిస్తూ ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా అమరులైన పోలీస్ అధికారులు 214 మంది పేర్లను అడిషనల్ డీసీపీ అడ్మిన్ సి. రాజు నివాళులు అర్పించారు. అనంతరం అమరవీరుల స్థూపం వద్ద పుష్పగుచ్ఛము ఉంచి సీపీ మంచిర్యాల కలెక్టర్ పెద్దపల్లి డీసీపీ , పోలీస్, ఇతర అధికారులు సిబ్బంది నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.పోలీసు అమరవీరుల దినోత్సవం నిర్వహించుకోవడం వెనుక సైనికుల వీరోచిత పోరాటం మహోన్నత చరిత్ర దాగుంది. 1959 అక్టోబరు 21న భారత్– చైనా సరిహద్దున సియాచిన్ ప్రాంతంలోని భూ భాగాన్ని ఆక్రమించేందుకు చైనా రక్షణ బలగాలు యత్నించాయి. ఆ సమయంలో డీఎస్పీ కరమ్ సింగ్ ఆధ్వర్యంలో విపరీతమైన చలిలో 10 మంది సీ ఆర్ పి ఎఫ్ జవాన్లు అక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. అక్సాయ్ చిన్ ప్రాంతం లోని హాట్ స్ప్రింగ్ వద్ద జరిగిన పోరాటంలో పది మంది సీ ఆర్ పి ఎఫ్ జవాన్లు అమరులయ్యారు. భారత దేశ రక్షణ కోసం చివరి రక్తపు బొట్టు వరకు పోరాడి, దేశం కోసం ప్రాణాలు వదిలిన తొలి సందర్భమది. ఇందుకు గాను అన్ని రాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులు 1960 జనవరి 9న సమావేశ మయ్యారు. అక్టోబరు 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినంగా పాటించాలని తీర్మానించారు. వీరుల రక్తం పారిన ఆ ప్రదేశాన్ని పవిత్ర స్థలంగా భావించి ఏటా అన్ని రాష్ట్రాల పోలీసులు సందర్శించి నివాళులర్పిస్తున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం అక్టోబరు 21ని పోలీసు అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటు అమర పోలీసుల వీరల త్యాగాన్ని స్మరించుకొని వారి కుటుంబాలకు సానుభూతిని, సహకారాన్ని ప్రకటించి వారికి ఘనమైన నివాళులర్పిస్తున్నారు.పోలీసులు లేని సమాజాన్ని ఊహించలేం అని వ్యవస్థ సాఫీగా నడవడంలో పోలీసులది కీలకపాత్ర. మావోయిస్టులతో, అసాంఘిక శక్తులతో జరిగే పోరులో అమరులైన పోలీసుల త్యాగాలు అజరామరం. శాంతిభద్రతల పరిరక్షణలో సంఘవిద్రోహక శక్తులకు వ్యతిరేకంగా పోరాడి తమ ప్రాణాలను పణంగా పెట్టారు. పోలీస్ అమరవీరుల త్యాగలు మరువలేనివని,ప్రజల, దేశ రక్షణలో ప్రాణం క%శీ%టే విధి నిర్వహణ గొప్పదని చాటిన అమరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. వారి త్యాగాలను స్మరించుకునేందుకే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం నిర్వహిస్తున్నాం. శాంతి భద్రతల పరిరక్షణలో అమరులైన పోలీసుల స్ఫూర్తితో ప్రజలకు మరింత మెరుగైన సేవలందిస్తాం. పది రోజుల పాటు పోలీసుల ఆధ్వర్యంలో వివిధ కార్యక్రమాలు చేపడుతాం అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం .త్యాగమూర్తుల కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి వారు చెప్పిన సమస్యలను సాధ్యమైన%శీ%త తొందరగా పరిష్కరిస్తాం అని అమరుల కుటుంబాలకు అండగా ఉంటాం అని ఎప్పుడు ఎలాంటి ఇబ్బంది వచ్చినా మమ్మల్ని సంప్రదించవచ్చు. సంస్మరణ దినోత్సవం రోజున పోలీస్ అమరవీరుల పోలీసు కుటుంబాల సభ్యులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు జ్ఞాపికలను అందించారు.ఈ.కార్యక్రమం లో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేంద్ర రావు, గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ మంచిర్యాల ఏ సి పి ఆర్ ప్రకాష్, జైపూర్ ఏసిపి వెంకటేశ్వర్లు, రామగుండం ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, టాస్క్ ఫోర్స్ ఏసీపీ మల్లారెడ్డి, ఏసీపీ ఏఆర్ ప్రతాప్, సుందర్ రావు, సీఐ లు, ఇన్స్పెక్టర్స్, సబ్ఇన్స్పెక్టర్స్, రిజర్వడ్ ఇన్స్పెక్టర్స్, రామగుండము పోలీస్ కమిషనరేట్ పోలీస్ సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచలింగం , ఎఐ అశోక్ కుమార్, ఎఆర్ , సివిల్, వివిధ వింగ్స్, సీపీఓ సిబ్బంది మరియు అమరవీరుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి వీలు లేదు

ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు నూనె వెంకటస్వామి యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి




యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలంలో. మనుషులు పశుపక్షాయుధులు జీవించలేని బ్రతకలేని దుర్భరమైన పరిస్థితులను తెచ్చే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీని రామన్నపేట పరిసరాలలో ఏర్పాటు చేయడానికి వీలు లేదు అని ప్రజా పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు నూనె వెంకటస్వామి హెచ్చరించారు. సోమవారం రామన్నపేట ప్రధాన కూడలిలో ర్యాలీ నిర్వహించి కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించబడిన సభలో ఆయన మాట్లాడారు. కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కన్వీనర్ బొడ్డు శంకర అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వరకలు గోపాల్ ఈ కార్యక్రమంలో అమాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు జిల్లా వెంకటయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మెట్టు అంజయ్య కాలుష్య వ్యతిరేక పోరాట కమిటీ కో కన్వీనర్ నన్నూరి శంకర్ రెడ్డి పట్టేటి రాములు మారగోని శ్రీనివాస్ గౌడ్ బొడ్డు కాడయ్య గోగు రమేష్ పాలకూరి రమేష్ నరసింహ చారి కంచి లక్ష్మయ్య పోషబోయిన నరసింహ బొడ్డు అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

### ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా

## పెద్దకాపర్తి లో విద్యార్థుల భారీ ర్యాలీ



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ జిల్లా: అక్టోబర్:21

నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్ద కాపర్తి గ్రామంలో నిత్యం చిట్యాల రామన్నపేట పరిసర ప్రాంత ప్రజలు ఫార్మా కంపెనీల విషవాయువు వల్ల ఇప్పటికే ఇబ్బందులు పడుతుంటే ఇప్పుడు రామన్నపేట పెద్దకాపర్తి ప్రాంతంలో ప్రజల ప్రాణాలను తీసేటటువంటి పర్యావరణానికి హాని కలిగించే ఆదాని అంబుజా సిమెంట్ పరిశ్రమను ఏర్పాటు చేసే దిశగా తీసుకుంటున్న చర్యలను పూర్తిగా వ్యతిరేకిస్తూ ఈ నెల 23న రామన్నపేట లో జరిగే ప్రజా అభిప్రాయ సేకరణలో కంపెనీకి వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా పెద్ద సంఖ్యలో పాల్గొని కంపెనీ అడ్డుకోవడానికి పెద్ద ఎత్తున తరలిరావాలని పెద్ద కాపర్తి గ్రామంలో విద్యార్థులు భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ ర్యాలీలో మాజీ సర్పంచ్ మర్రి జలంధర్ రెడ్డి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్ మాదిగ, బిఆర్ఎస్ నాయకులు ముద్దసాని రమణారెడ్డి, ఆవుల జానయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు నీలకంఠం లింగస్వామి , బిజెపి ,కాంగ్రెస్ ,బిఆర్ఎస్ , బీఎస్పీ, ఎమ్మార్పీఎస్ నాయకులు మాచర్ల యాదగిరి, సాగర్ల నాగరాజు, ఏర్పుల గణేష్, పున్న విష్ణు,నూతి తిరుమలేష్, ఏర్పుల రాకేష్, ఎర్పుల దామోదర్, చిలువేరు శివయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం చేసిన వెంకట్రాంరెడ్డి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 21 :

మెదక్ జిల్లా.శివంపేట మండలం, దంతన్ పల్లి గ్రామానికి చెందిన కన్నరామ్ నర్సింలు తల్లి పోచమ్మ గత 4 రోజుల క్రితం మరణించడం జరిగింది. ఈ విషయం గ్రామస్థులు ద్వారా తెలుసుకున్న ప్రజా సేవకులు, ఆపద్బాంధవుడు,పాక్స్ చైర్మన్ వెంకట్ రామ్ రెడ్డి తన సొంత నిధులు నుండి 5,000 వేల రూపాయలు గ్రామస్తుల ద్వారా వారి చేతుల మీదగ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగం, గజేంద్రుల నర్సింలు, గండం రాజు,నర్సింలు,సిద్ధి రాములు, నర్సింలు,నగేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ పెద్దలు,యువకులు పాల్గొనడం జరిగింది.

## పోలీస్ అమర వీరులకు నివాళులు అర్పించిన సీఐ సోలోమన్ రాజు




ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు ( ఎం)

ఆత్మకూరు మండల కేంద్రంలో పోలీస్ అమరవీరుల దినోత్సవం సందర్భంగా పోలీస్ స్టేషన్లో వివిధ హెూదాల్లో పని చేస్తూ అమరులైన పోలీసుల చిత్ర పటాలకు సి ఐ సోలోమన్ రాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా సి ఐ సోలోమన్ రాజు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీస్ అమరవీరుల త్యాగాలు మరువలేనివి అన్నారు . ఈ కార్యక్రమంలో ఏ ఎస్ ఐ సైదులు , కానిస్టేబుళ్లు రామచందర్ , నరేందర్ , శివ చారి , మహిళా కానిస్టేబుళ్లు గాయత్రి , ప్రేమలత తదితరులు పాల్గొన్నారు .

# శివంపేట బీఆర్ఎస్ ధర్నాలో తోపులాట.




### శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 21:

మెదక్ జిల్లా.శివంపేట మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆందోళన కార్యక్రమంలో ఉద్రిక్తత నెలకొంది. రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు రైతు భరోసా కల్పించాలని డిమాండ్ చేస్తూ సోమవారం నర్సాపూర్ తూప్రాన్ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనం చేసేందుకు ప్రయత్నిస్తుండడంతో పోలీసులు అడ్డుకున్నారు. ఈ సందర్భంగా తోపులాట చోటుచేసుకుంది. శివంపేట మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రమణ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి ధర్నాకు జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, జిల్లా జడ్పీ కోఆప్షన్ మాజీ సభ్యులు మన్సూర్, మెదక్ జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సంఘం సభ్యులు ప్రముఖ సంఘ సేవకులు పబ్బ మహేష్ గుప్తా, మండల మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి లాయక్,వివిధ గ్రామాల మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ

### చేసిన మాజీ జెడ్పిటిసి మహేష్ గుప్తా.



శివంపేట ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 21 :

మనోరాబాద్ మండలం, పరికి బండ గ్రామపంచాయతీ తుపాకులపల్లి గ్రామానికి చెందిన గాంతి ఆంజనేయులు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కును శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచి శ్రీరామ్, బుల్లబోయిన నర్సింలు, భగవాన్,శ్రీరామ్, గండి కుమార్, శీలం వినోద్, శ్రీకాంత్, పిల్లు నవీన్, చెంది అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో దూసుకుపోతున్న భువనగిరి నియోజకవర్గం



యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి నియోజకవర్గంలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతున్నాయి. భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని. అమలు చేయడానికి కృషి చేస్తున్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ.ద్వేయం అని చెప్తున్నారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ప్రభుత్వంతో అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడంలో సక్సెస్ కావడం పట్ల పలువురు అభినందన వ్యక్తం చేస్తున్నారు

## బాధిత కుటుంబానికి ఆర్థికసాయం.



అందజేసిన తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,అక్టోబర్ 21 :

మెదక్ జిల్లా. శివంపేట మండలం,దాంతన్ పల్లి గ్రామంలో కొన్ని రోజుల కిందట పాము కాటుకు గుర్రై చనిపోయిన గేడి జ్యోతి కుటుంబానికి ఉప సర్పంచ్ నాగేశ్వరరావు ద్వారా ప్రముఖ సంఘ సేవకులు మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా వారి సొంత నిధుల నుండి 5,000 వేల రూపాయలు మరియు నిత్యవసర సరుకులు అందజేశారు.ఈ కార్యక్రమంలో దాంతన్ పల్లి మాజీ సర్పంచ్ కన్నారం దుర్గేష్ మరియు గ్రామ సభ్యులు నర్సింహా యాదవ్,కన్నారం రమేష్, కన్నారం స్వామి,ప్రశాంత్,నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్, సైబర్ నేరాల పైన అవగాహన కల్పించిన సీఐ సోలోమన్ రాజు




ప్రజా గొంతుక న్యూస్ యాదాద్రి ఆత్మకూరు (ఎం)

ఆత్మకూరు మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో గ్రామ ప్రజలతో సి ఐ సోలోమన్ రాజు మాట్లాడుతూ సైబర్ నేరాలపై మరియు డ్రగ్స్ పైనా అవగాహన కల్పించారు . అపరిచిత వ్యక్తులు గ్రామంలో తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు . యువత గ్రామ అభివృద్ధి కోసం పాటు పడాలని చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు . సైబర్ నేరాగాళ్లతో జాగ్రత్తగా ఉండాలని తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తే మీ యొక్క వివరాలు చెప్పొద్దు అని సూచనలు చేశారు . పోలీస్ సిబ్బందికి గ్రామ ప్రజలు ఎల్లప్పుడూ సహకరించాలని అన్నారు . ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు , మహిళలు , యువత , పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

## క్రీడల్లో ముందువరుసలో ఉంటాం

## సెయింట్ మేరీస్ ఫాదర్ షౌరెడ్డి



### ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

క్రీడల్లో ముందువరుసలో ఉంటామని సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఫాదర్ షౌరెడ్డి పేర్కొన్నారు.ఆదివారం కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగిన ఉమ్మడి జిల్లా ఖేలో ఇండియా ఖో ఖో అసోసియేషన్ పోటీలలో సుల్తానాబాద్ సెయింట్ మేరీస్ స్కూల్ కి చెందిన కాంపల్లి శ్రీలక్ష్మీ అత్యంత ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి కి ఎంపిక కావడం పట్ల పాఠశాల సిబ్బందితోపాటు పలువురు ప్రశంసల వర్షం కురిపించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఫాదర్ షౌరెడ్డి శ్రీలక్ష్మీ కి పూల బొకే అందజేసి మాట్లాడుతూ, శ్రీలక్ష్మీ ముందుగా సిరిసిల్ల లో మూడురోజుల పాటు జరిగే ప్రాక్టీస్ క్యాంపు లో పాల్గొంటుందన్నారు. అనంతరం మహబూబాబాద్ లో జరిగే స్టేట్ లెవెల్ ఖో ఖో పోటీలలో పాల్గొంటుందని తెలిపారు. సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లు అనీ, స్టేట్ లెవెల్ క్రీడల్లో తప్పకుండా సుల్తానాబాద్ వాళ్లు ఉంటారని సంతోషం వ్యక్తం చేశారు. స్టేట్ లెవెల్ పోటీకి శ్రీలక్ష్మీ ఎంపిక కావడం పట్ల సెయింట్ మేరీ స్కూల్ కరెస్పాండంట్ ప్రిన్సిపాల్ ఫాదర్ షౌరెడ్డి ,వ్యాయామ ఉపాధ్యాయులు కె.ప్రవీణ్, రాకేష్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు,విద్యార్థిని విద్యార్థులు, శ్రీలక్ష్మి తల్లితండ్రులు తదితరులు అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాలాజీ నగర్ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడిగా"కడెం కుమార్"

వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశానుసారం
కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య
14వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ ఆధ్వర్యంలో
ఏకగ్రీవంగా నూతన కమిటీ ఎన్నిక
వరంగల్, అక్టోబర్ 21 (ప్రజా గొంతుక):



వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం 14వ డివిజన్ బాలాజీ నగర్ లో ఆదివారం సాయంత్రం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పురాణం రవి అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా 14వ డివిజన్ కార్పొరేటర్ తూర్పాటి సులోచన - సారయ్య మరియు 14వ డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ హాజరై మాట్లాడుతూ.. వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదేశానుసారం 14వ డివిజన్ లో ఇప్పటికే వివిధ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీలు ఎన్నిక చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా బాలాజీ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కడెం కుమార్ ను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దమనుషుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. నూతనంగా బాలాజీ నగర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా ఎన్నికైన కడెం కుమార్ ను శాలువాలతో సన్మానించి ఘనంగా టపాసులు కాల్చి భానాసంచాలతో ఆనందోత్సవాలు జరుపుకోవడం జరిగింది. అనంతరం కడెం కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఎలాగైతే గ్రామ పార్టీ అధ్యక్ష పదవిని నాకు అందించారో ఆ నమ్మకాన్ని కచ్చితంగా కాపాడుకుంటానని, గ్రామ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడుతానని తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి మరియు ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కు, కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య కు, డివిజన్ అధ్యక్షుడు సయ్యద్ ఇంతియాజ్ కు, మరియు గ్రామ పార్టీ నాయకులకు, మహిళ నాయకులకు, గ్రామంలోని యూత్ సభ్యులకు కార్యకర్తలకు తదితరులకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

# సీనియర్ పాత్రికేయుడు చిన్న చేతుల మీదుగా షార్ట్ ఫిలిం పోస్టర్ ఆవిష్కరణ

## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/చర్ల మండలం






చర్ల లో జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ నల్లగొండ నరేందర్ మరియు ప్రముఖ కళాకారుడు. సీనియర్ పాత్రికేయుడు చెన్నుమల్ల చిన్న (చారి) చేతుల మీదుగా స్థానిక గ్రంథాలయంలో షార్ట్ ఫిల్మ్ పోస్టర్ ఆవిష్కరణ జరిగింది.షార్ట్ ఫిల్మ్ విజయం సాదించాలి.అని అభినందనలు తెలియజేశారు.ఈ లఘు చిత్రానికి దర్శకత్వం వహించిన తంగెపల్లి శంకరా చారి మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న క్షణికావేశ ఆత్మ హత్యల గురించి వివరిస్తూ ఆధ్యాత్మిక భావంతో చక్కటి కథ కధాంశంతో ఆత్మహత్యలను దేవుడే మనిషి రూపంలో వచ్చి ఎలా అరికట్టాడు అనే వివరణాత్మకంగా చూపించడం జరిగింది అని ఆయన వివరించారు.ఈ చిత్రంలో ప్రముఖ నటులు ఆడెపు ముత్యలరావు,కె.వీరభద్రం,లక్ష్మణ్ కుమార్ చర్ల,గుమ్మల వేణు,అశోక్, సాయి అద్భుతమైన నటనను ప్రదర్శించారు అని దర్శకులు వివరించారు. మరి కొన్ని రోజుల్లో టిఎస్సీ యూట్యూబ్ ఛానెల్ విడుదల అయ్యి ఈ షార్ట్ ఫిల్మ్ విజయం సాధిస్తుంది.అని శంకరాచారి వివరించారు.

# సుప్రీం కోర్టు చారిత్రాత్మక తీర్పు: బాల్యవివాహాల నిషేధం

ఈ తీర్పును స్వాగతిస్తున్నాం ఆశ్రిత సంస్థ డైరెక్టర్ ఎస్. నాగరాజ
ప్రజా గొంతుక / అక్టోబర్ 21/ రంగారెడ్డి జిల్లా బ్యూరో






సుప్రీం కోర్టు ఇటీవల బాల్యవివాహాలపై ఒక చారిత్రాత్మక తీర్పు ఇచ్చింది, ఇందులో బాల్యవివాహాలు పిల్లల హక్కులను హరిస్తాయని, తద్వారా వారు తమ జీవిత భాగస్వామిని ఎంపిక చేసుకునే స్వేచ్ఛను కోల్పోతారని స్పష్టం చేసింది.ఈ పిటిషన్‌ను 'చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ ఇండియా' (సిఎంఎఫ్ఐ) ఉద్యమానికి చెందిన ఎన్ ఓ సేవా మరియు కార్యకర్త నిర్మల్ గోరానా సమర్పించారు. ఆశ్రిత సంస్థ ఈ తీర్పుకు కృతజ్ఞతలు తెలుపుతూ, 2030 నాటికి భారత్ బాల్యవివాహాల నుండి విముక్తి పొందేందుకు ఇది సహాయపడుతుందని అభిప్రాయపడింది.సిఎంఎఫ్ఐ 200 పైగా ఎన్జీఓలతో కూడిన సమ్మిళిత కూటమిగా 2023-24లో 1,20,000 కంటే ఎక్కువ బాల్యవివాహాలను అడ్డుకుంది మరియు 50,000 'బాల్యవివాహం రహిత గ్రామాలు'ని స్థాపించింది.సుప్రీం కోర్టు తీర్పులో, ప్రభుత్వాలు బాల్యవివాహ నిషేధ చట్టం (%ూజపీూ%) 2006 అమలుకు నివారణ-రక్షణ శిక్షణ వ్యూహాన్ని అనుసరించాలనే సూచన ఇవ్వబడింది. అంతేకాకుండా, పాఠశాలలు, మతసంస్థలు, మరియు పంచాయతీలు బాల్యవివాహంపై అవగాహన సృష్టించడంలో ప్రధానంగా బాధ్యత వహించాలని తీర్పులో పేర్కొంది.చీఫ్ జస్టిస్ డి.యు. చంద్రచూడ్, జస్టిస్ జె.బి. పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ఈ తీర్పును ఉచ్చరించారు. వారు చట్టం విజయవంతంగా అమలయ్యేందుకు మల్టీ-సెక్టోరల్ సమన్వయం అవసరమని, అలాగే చట్ట అమలుకు సంబంధిత అధికారులకు శిక్షణ మరియు సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు.ఈ తీర్పును స్వాగతిస్తూ ఆశ్రిత సంస్థ డైరెక్టర్ ఎస్. నాగరాజ అన్నారు, "ఈ తీర్పు మాకు ఎంతో ముఖ్యమైనది. రాష్ట్ర ప్రభుత్వానికి, స్థానిక అధికారులకు బాల్యవివాహాలను నిర్మూలించేందుకు చూపించిన ప్రగతిని ప్రశంసిస్తున్నాము."సిఎంఎఫ్ఐ వ్యవస్థాపకుడు భువన్ రిభు ఈ తీర్పు భారతదేశంలో బాల్యవివాహ నిర్మూలనలో ముందున్నట్లుగా ఉన్నారని పేర్కొన్నారు.ఈ చారిత్రాత్మక తీర్పు, బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించేందుకు సమాజంలో ప్రతిస్పందన కలిగించేందుకు దోహదపడాలని ఆశిస్తున్నాము.ఈ సందర్భంగా జరిగిన మీడియా సమావేశంలో ఆశ్రిత సంస్థ డైరెక్టర్ నాగరాజ, కోఆర్డినేటర్ వి. పర్వతాలు, ఫైనాన్స్ మేనేజర్ వెంకటేష్, మెరిన హెల్లేన్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం కంట్రోల్ రూమ్ ఏర్పాటు. జిల్లా కలెక్టర్.

## ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. అక్టోబర్. 21.24.



వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఏమైనా సమస్యలు వచ్చినపుడు జిల్లా కేంద్రం కలెక్టరేట్ లో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూం నెంబర్ 08468 220051 కు ఫిర్యాదు చేయవచ్చని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. సోమవారం రోజున కలెక్టరేట్ లోని పౌర సరఫరాల జిల్లా మేనేజర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూం ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలు వచ్చినపుడు కంట్రోల్ రూం కు ఫిర్యాదు చేయ వచ్చని తెలిపారు. కంట్రోల్ రూం లో అందిన ఫిర్యాదు మేరకు సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల జిల్లా మేనేజర్ రాజేందర్, సహాయ పౌరసరఫరాల అధికారి నరసింహారావు, జిల్లా సహకార అధికారి రాం మోహన్, జిల్లా మార్కెటింగ్ అధికారిని రమ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీజీ ఈఎపి సెట్ 2024 బైపీసీ "కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం"

వరంగల్ ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ డాక్టర్ బైరి ప్రభాకర్
వరంగల్, అక్టోబర్ 21 (ప్రజా గొంతుక):



ఇంటర్మీడియట్ "బైపీసీ" పూర్తి అయిన విద్యార్థులు బి ఫార్మసీ, ఫార్మ్ డి, ఫార్మస్యిరీటికల్ ఇంజనీరింగ్ మరియు బయోటెక్నాలజీ కోర్సులలో మొదటి సంవత్సరములో ప్రవేశం కొరకు కౌన్సిలింగ్ ప్రక్రియ గవర్నమెంట్ పాలిటెక్నిక్, వరంగల్ నందు తేదీ 21-10-2024 సోమవారం నుండి ప్రారంభం అయింది. విద్యార్థులు ఈ అడ్మిషన్ ప్రక్రియ నందు ఎదురయ్యే సమస్యల నివృత్తి కొరకు ప్రభుత్వ పాలిటెక్నిక్, వరంగల్ హెల్ప్ లైన్ సెంటర్ ను సంప్రదించాలని వరంగల్ పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. టీజీ ఈఎపీ సెట్ 2024 "బైపీసీ" ప్రవేశాలకై 21-10-2024 నుండి 23-10-2024 వరకు టీజీ ఈఎపీ సెట్ -2024 "బైపీసీ పాస్ అయిన విద్యార్థులు" నందు క్వాలిఫై అయిన విద్యార్థిని విద్యార్థులు సర్టిఫికెట్స్ ధ్రువీకరణ స్లాట్స్ ఎంచుకోవచ్చు. 21-10-2024 నుండి 23-10-2024 వరకు ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్ నందు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు టీజీ ఈఎపీ సెట్ 2024 ప్రవేశాలకు సర్టిఫికెట్స్ ధ్రువీకరణ జరుగుతుంది. విద్యార్థినీ, విద్యార్థులు తాము బుక్ చేసుకున్న స్లాట్ టైంకి ఎంచుకున్న సెంటర్ కు వెళ్లి సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవాలి. విద్యార్థినీ, విద్యార్థులు తాము కోరుకున్న కోర్స్ ఎంచుకొని %షఘఫ్.స్త్రమ్ఖజూఎవి.అఙషి.అఙ షవఎంట్వ% ద్వారా ఆప్షన్స్ ని 21-10-2024 నుండి 25-10-2024 వరకు ఇచ్చుకోవచ్చని, ఆప్షన్స్ ను ఎంచుకొన్న విద్యార్థినీ, విద్యార్థులకు తేదీ 28-10-2024 న సీట్ అలాట్మెంట్ జరుగుతుంది. సీట్ పొందిన విద్యార్థినీ, విద్యార్థులు తేదీ 28-10-2024 నుండి తేదీ 30-10-2024 వరకు %ఔఔ ు+జూూజజుడీ.చీ×జ.×చీ షవఎంట్వ% ద్వారా ప్రవేశ రుసుము చెల్లించి సెల్ఫ్ రిపోర్ట్ చేయవలసి ఉంటుందని అన్నారు.సర్టిఫికెట్స్ ధ్రువీకరణకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులు ఎస్ ఎస్ సి, ఇంటర్మీడియట్ మెమో, 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు స్టడీ సర్టిఫికెట్, ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్, ఆదాయ ధ్రువీకరణ సర్టిఫికెట్, ఈ డబ్ల్యూ ఎస్ సర్టిఫికెట్ మరియు 2024-25 కులము ధృవీకరణ సర్టిఫికెట్ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో పాటు ఒక జిరాక్స్ సెట్ కూడా తమ వెంట తీసుకోని రావలసి ఉంటుందని అన్నారు.విద్యార్థినీ, విద్యార్థులు తమ తల్లి తండ్రుల మొబైల్ నెంబర్ ను మాత్రమే సర్టిఫికెట్స్ ధ్రువీకరణ సమయంలో నమోదు చేయవలసి ఉంటుంది. ఆ మొబైల్ నెంబర్ కు మాత్రమే లాగిన్ ఐడి పంపటం జరుగుతుందని అన్నారు. వేరే ఇతర వ్యక్తుల మొబైల్ నెంబర్ ను వాడరాదన్నారు.విద్యార్థులు ఆప్షన్స్ ను చాలా జాగ్రత్తగా ఇచ్చుకోవాల్సి ఉంటుంది. వీలు అయినన్ని ఎక్కువ ఆప్షన్స్ ఇవ్వాలి. యూసర్-ఐడి, పాస్వర్డ్ ఇతరులకు ఇవ్వకూడదు. మీ సేవ కేంద్రాలు / ఇంటర్నెట్ కేంద్రాలు మీ పాస్వర్డ్ ను ఎక్కడ రాయకుండా చూసుకోవాలి అని ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్, వరంగల్ ప్రిన్సిపాల్, డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు. తేదీ 21-10-2024 సోమవారం 423 మంది తమ సర్టిఫికెట్ వెరిఫికేషన్ కి ప్రభుత్వ బాలుర పాలిటెక్నిక్, వరంగల్ కు వచ్చారని ప్రిన్సిపాల్, డాక్టర్ బైరి ప్రభాకర్ తెలిపారు.

## మినీ అంగన్వాడీల పెండింగ్ వేతనాలు తక్షణమే చెల్లించాలి ఏఐటీయూసీ జిల్లా

# ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు

## ప్రజా గొంతుక/ రంగారెడ్డి జిల్లా బ్యూరో



తెలంగాణ రాష్ట్రంలో ఐసీడిఎస్‌లో సుమారు 3,500 మినీ అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇటీవల, నూతన కాంగ్రెస్ ప్రభుత్వం శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క చేసిన మొదటి సంతకం ద్వారా, మినీ అంగన్వాడీ కేంద్రాలను ఒకేసారి అప్‌గ్రేడ్ చేసి, జనవరి 2024 నాటికి వేతనాలను రూ. 7,800 నుండి రూ. 13,650 కు పెంచాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.మంత్రి సీతక్క వేతన పెంపు నిర్ణయానికి ఆనందం వ్యక్తం చేస్తూ, సీఎం రేవంత్ రెడ్డి పాలనలో కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పదోన్నతి ఇవ్వబడుతున్నా, గత 5 నెలలుగా మినీ అంగన్వాడీ వేతనాలు అందించబడలేదని ఆయన ఆరోపించారు.అతను అంగన్వాడీ కేంద్రాల్లో లబ్ధిదారులకు అందించే పప్పు, చింతపండు, నూనె, గుడ్లు నాణ్యత లేకుండా సరఫరా చేస్తున్నాయని, ఈ సమస్యలు త్వరితగతిలో పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ టీచర్లు మరియు హెల్పర్లకు కూడా పెండింగ్ లేకుండా బెనిఫిట్స్ ఇవ్వాలని పానుగంటి పర్వతాలు అభ్యర్థించారు.

# కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా సుంకరి వెంకటేష్ నియామకం.

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్. 21.24.
కాంగ్రెస్ పార్టీ తాడ్వాయి మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా సుంకరి వెంకటేష్ ను నియమించారు



కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కాంగ్రెస్ పార్టీ నూతన మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా సుంకరి వెంకటేష్ ఎన్నికైనట్టు తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి తెలిపారు ప్రియతమ నాయకుడు మన ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు తాడ్వాయి మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సుంకరి వెంకటేష్ సన్మానం చేయడం జరిగింది లి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి వర్క్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి తాడ్వాయి మండలం యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేందర్ ఇతరులు పాల్గొనడం కామారెడ్డి జిల్లా తాడ్వాయి మండలం కాంగ్రెస్ పార్టీ నూతన మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులుగా సుంకరి వెంకటేష్ ఎన్నికైనట్టు తాడ్వాయి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వెంకట్ రెడ్డి తెలిపారు ప్రియతమ నాయకుడు మన ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు తాడ్వాయి మండల్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండలం ఉపాధ్యక్షులుగా ఎన్నికైన సుంకరి వెంకటేష్ సన్మానం చేయడం జరిగింది లి ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు వెంకటరెడ్డి వర్క్ ప్రెసిడెంట్ నరేందర్ రెడ్డి తాడ్వాయి మండలం యూత్ అధ్యక్షుడు అఖిల్ రావు ఎస్సీ సెల్ అధ్యక్షుడు రాజేందర్ ఇతరులు పాల్గొనడం

# తాళ్ల సింగారం గ్రామంలో బెల్టు షాప్ లు మూసివేయాలి

/ మహిళలు హెచ్చరిక

ప్రజా గొంతుక న్యూస్,/ చౌటుప్పల్






భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో ఉన్న తాళ్లసింగారం గ్రామంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆశయం ఆలోచన మునుగోడు నియోజకవర్గం లో పూర్తిగా బెల్ట్ షాపులను తొలగించాలని నిర్ణయం మేరకు సోమవారం రోజు న స్వచ్ఛందంగా తాళ్లసింగారం గ్రామంలో మహిళలు స్థానిక పోలీసులు మరియు నాయకులు సహకారంతో బెల్ట్ షాప్ యజమానులకు హెచ్చరించడం జరిగినది. ఈరోజు నుండి మన గ్రామంలో బెల్టుషాపు లోమద్యము అమ్మినచో చట్టారీత్య చర్యలు తీసుకోవాలని మహిళలు పోలీసు వారిని కోరడం జరిగినది.దీనికి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సీఐ మన్మధ కుమార్ స్పందించి బెల్ట్ షాపులు గ్రామంలో ఎవరు అమ్మిన నిర్వహించిన వారిపై చట్టరీత్య చర్యలు తీసుకుంటామని హెచ్చరించారుచౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు దొనకొండ కృష్ణ ఎస్సై లక్ష్మణ్ మహిళా సంఘం అధ్యక్షులు బడిగే కవిత దొనకొండ మంజుల సుక్క సంగీత సుజాత మండారి మార్కు డి బాలయ్య నల్ల గణేష్ ఊదరి నరసింహ దొనకొండ కృష్ణ దొనకొండ నరసింహ మట్టపల్ల శ్రీశైలం సుక్క నరసింహ మారయ్య సుక్క కృష్ణ జనార్ధన్ అంజయ్య లక్ష్మయ్య ఓలమ్మ జయమ్మ తదితరులు పాల్గొన్నారు

# స్వేరోస్ నేషనల్ కన్వెన్షన్ మహాసభను "విజయవంతం చేయండి"

హనుమకొండ అంబేద్కర్ సెంటర్ వద్ద గోడపత్రిక ఆవిష్కరణలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న రాష్ట్ర కో-కన్వీనర్ పుల్ల కిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారమల్ల ప్రకాష్ ఎస్ ఎన్ సి-2024 వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జి చాతల్ల సదానందం

వరంగల్, అక్టోబర్ 21 (ప్రజా గొంతుక):



తేది 27-10-2024 ఆదివారం రోజున ఉదయం 10-00 గంటలకు సిద్దిపేట జిల్లా, బెజ్జంకి మండల కేంద్రంలో తలపెట్టినస్వేరోస్ నేషనల్ కన్వెన్షన్-2024, 6వ మహాసభను విజయవంతం చేయాలనిసోమవారం ఎస్ ఎన్ సి -2024 వరంగల్ ఉమ్మడి జిల్లా ఇంఛార్జి చాతల్ల సదానందం ఆద్వర్యంలో హనుమకొండ జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గోడపత్రిక ఆవిష్కరించడం జరిగింది.ముఖ్యఅతిథిలుగా హాజరైన రాష్ట్ర కో-కన్వీనర్ పుల్ల కిషన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దారమల్ల ప్రకాష్ హాజరై మాట్లాడుతూ.. విద్యా, ఆరోగ్యం, ఆర్థికం, గురించి స్వేరోస్ నెట్ వర్క్ పనిచేస్తుందని అన్నారు.ఇట్టి ఎస్ ఎన్ సి మహా సభకు ముఖ్యఅతిథిగా స్వేరోస్ ఫౌండర్ చైర్మన్, విశ్రాంత ఐపీఎస్ అధికారి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ వస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులు, తల్లితండ్రులు, ఉద్యోగులు, మేదావులు, కార్మికులు, కర్షకులు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ సభ్యులు మారపల్లి మనోజ్, పసుల శివ, రమాకాంత్, శనిగరపు రాజేంద్ర ప్రసాద్, ఎస్ ఎస్ యు ఎల్తూరి సాయి కుమార్, శివ, మామిడాల ప్రవీణ్, కొల్లూరి రజిత, మహేందర్, ఎర్ర చంద్రమౌళి, మనోజ్, బోల్లే మధుకర్, శనిగరం శ్రీనివాస్, సాజన్, చందు తదితరులు పాల్గొన్నారు.

# శివాలయం నిర్మాణానికి 25వేలు విరాళం

గో సంరక్షణకు ప్రతి ఒక్కరు సేవా భావాన్ని అలవార్చుకోవాలి

ఘనాపూర్ రామలింగేశ్వర గోశాల,శివాలయం నిర్మాణానికి 25 వేల రూపాయలు విరాళం

దోమ పోలిస్టేషన్ రైటర్ వెంకట్ రెడ్డి



కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల): వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని ఘనపూర్ గ్రామంలో శ్రీ రామలింగేశ్వర గోశాల మరియు శివాల నిర్మాణానికి 25 వేల రూపాయలు బండవేలికిచర్ల గ్రామ వాసి దోమ పోలిస్టేషన్ రైటర్ వెంకట్ రెడ్డి విరాళం చేసినారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాంత అభివృద్ధికై ఆధ్యాత్మిక దేవాలయాలపై ప్రతి ఒక్కరి కృషి ఉండాలని గుడి బడి విషయాల్లో నా వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా దేవాలయ నిర్మాణానికి తనవంతు విరాళం ఇచ్చి ముందుకు వచ్చినందున దేవాలయం కార్యనిర్వాహణ అధికారుల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పిఎస్ పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఘనపూర్ రాఘవేందర్ గౌడ్,ఘనపూర్ మాజీ సర్పంచ్ విజయలక్ష్మి వేణుగోపాల్ గౌడ్,వెంకట్ రాములు,బాలు,శీను,విజయ్,వెంకటేష్,మహేష్, ఆంజనేయులు,చిపిరి రాములు,రాజశేఖర్,కొండ నర్సింలు,కృష్ణయ్య, శ్రీనివాస్,శేఖర్,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక గొడవలకు కారణమవుతాయి.తడికల

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల అర్హుల ఎంపిక కొరకు గ్రామ పంచాయితీ స్థాయిలో ఎంపిక కమిటీలను ఏర్పాటు చేయ తలపెట్టడం ప్రయోజన శూన్యమని బహుజన్ సమాజ్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్ చార్జ్ శివకుమార్ అన్నారు.ఈ మేరకు ప్రెస్ నోట్ విడుదల చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలోని తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలను నెరవేర్చడం పూర్తిగా విఫల మయ్యిందని, మ్యానిఫెస్టో అమలు చేయక పోగా కాలయాపన చేస్తూ సంక్షేమ పథకాల ఎంపిక కమిటీల పేరిట కొత్త డ్రామా మొదలు పెట్టిందని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కొరకు గ్రామ పంచాయితీల పరిధిలో కొందరిని ఎంపిక చేయడానికి తీసుకున్న నిర్ణయం ఫలితాలు ఇవ్వక ఫోగా గ్రామ స్థాయిలో గంధరగోళానికి,గొడవలకు కారణం అవుతుందని దుయ్యబట్టారు. అధికార పార్టీ కార్యకర్తలను ,నాయకులను కమిటీలలో తీసుకునే అవకాశం ఎక్కువగా ఉంటుంది కనుక సంక్షేమ పథకాల ఎంఫిక పారదర్శకంగా ఉండదని,దాని మూలంగా అనేక గొడవలు తలెత్తుతాయని తక్షణమే ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. సమగ్ర సర్వే ద్వారా ,వివిద సర్వేల ద్వారా రెవిన్యూ,పంచాయితీ అధికారుల దగ్గరఇదివరకే అర్హుల సమాచారం ఉందని దాన్ని బట్టి అర్హుల ఎంపిక అధికారుల ద్వారా చేస్తే సరిపోతుందని.రాజకీయ నాయకుల ప్రమేయం అవసరం లేదని అన్నారు. ఒక వేల ప్రభుత్వం పథకం అమలులో జాప్యం చేసినా ,పథకం చేలేక పోయినా పథకాల ఎంపిక అర్హత లభించని వారినుండి కమిటీల్లో ఉండేవారు విమర్శలు,దాడులు ఎదుర్కోవలసి న ప్రమాదం కూడా ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రభుత్వం ఈ విషయంలో పునరాలోచించాలని అన్నారు.

# పంట నష్టపరిహారం అర్హులందరికీ ఇవ్వాలి బండి రమేష్

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



సిపిఎం జిల్లా నాయకులుఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన రైతులందరికీ పంట నష్టపరిహారం అందించాలని కొద్దిమంది కాంగ్రెస్ కార్యకర్తలకు ఇచ్చి చేతులు దులుపుకుంటే రైతులందరికీ పంట నష్టపరిహారం అందినట్టు కాదని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ అన్నారు స్థానిక బోడెపూడి భవన్ నందు సిపిఎం మధిర మండల కమిటీ సమావేశం ఓట్ల శంకర్రావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా విచ్చేసి మాట్లాడారు జిల్లా వ్యాప్తంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని ప్రభుత్వం కల్పించే గిట్టుబాటు ధర అందక రైతులు తీవ్ర ఆవేదనకు గురవుతున్నారని అన్నారు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా ప్రజల నడ్డి విరుస్తున్నాయని ఈ సమయంలో ప్రభుత్వం అండగా ఉండాల్సింది పోయి రైతులను కూలీలను అధిక ధరలతో దోచుకోవడం దుర్మార్గమైన విషయమని అన్నారు ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చింతలచెరువు కోటేశ్వరరావు జిల్లా కమిటీ సభ్యులు శ్రీల నరసింహారావు పార్టీ మండల కార్యదర్శి మందా సైదులు నాయుడు వడ్రానపు మధు శ్రీరాములు వీరాచారి చేయకండి వెంకాయమ్మ షేక్ వద్దందు సాహెబ్ బాజినేని వెంకట నరసయ్య మరియు ఇతర పార్టీ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మంలోని దేవీ దేవతలను కించపరిచే వారిని కఠినంగా శిక్షించాలి. కంగ్టి ఎస్ఐ విజయ్ కుమార్ ను వినతిపత్రాం అందించిన హిందూ సంఘాల నాయకులు

ప్రజా గొంతుక,అక్టోబర్ 21,కంగ్టి






సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ గ్రామంలోని స్థానిక హనుమాన్ మందిరంలో సోమవారం సనాతన హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో సికింద్రాబాద్ లోని ముత్యాలమ్మ విగ్రహాన్ని పాశ్చాత్తా సాంస్కృతి సాంప్రదాయాలకు లోబడిన దుండగులు అమ్మవారి విగ్రహాన్ని ధ్వంసం చేసిన సందర్భంగా హిందూ ధర్మ సంస్కర్తలు సామరస్యంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తరుణంలో ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పోలీసులతో లటి ఛార్జ్ చేయించడంతో చాలామందికి తలకు బలమైన గాయాలు కావడం అనేకమందికి దెబ్బలు తగిలి గాయాలవ్వడంతో తడ్కల్ పరిసర గ్రామాల హిందూ బంధువులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించి చత్రపతి శివాజీ మహారాజ్ ప్రధాన కూడలిలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కంగ్టి పి ఎస్ఐ విజయ్ కుమార్ ను వినతి పత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా సనాతన హిందూ ధర్మకర్తలు మాట్లాడుతూ సర్వేజనా సుఖినోభవంతు అనే ధర్మం సనాతన ధర్మమని,పర మతాన్ని గౌరవిస్తూ,ధర్మాన్ని ఆచరించడమే సనాతన ధర్మం లక్ష్యమని అన్నారు.పరస్పరంగా ఉపకారాన్ని చేకూర్చే ధర్మం సనాతన ధర్మమని అన్నారు.ఈ బోటి సనాతన ధర్మంపై, దేవి దేవతలపై,నిత్య ఆకృత్యాలు రోజురోజుకి దురాక్రమణలు పేచ్చు మీరుతున్నాయని అన్నారు.ఇటువంటి దురాక్రమణలను అరికట్టడానికై పరిపాలిస్తున్న ప్రభుత్వాలు,పోలీస్ శాఖ,కట్టుదిట్టమైన చట్టాలను ప్రయోగించి కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని అన్నారు.ఎస్ఐ మాట్లాడుతూ దేశంలోని యువకులు సమాజ మార్పుకు ప్రధాన కారకులవుతారని అన్నారు.సర్వ మతాలను గౌరవించి పాశ్చాత సంస్కృతి సాంప్రదాయాలను విడనాడి ధర్మబద్ధంగా నడుచుకోవడమే సనాతన ధర్మమని అన్నారు. యువకులు డ్రగ్స్,మత్తు పానియాలకు వ్యసనాధీనులు కాకుండా సర్వసభ్య సమాజానికి ఉపయోగకర కార్యకలాపాలను తమ పరిసరాలలోని ప్రజలను ఎప్పటికప్పుడు సైబర్ నేరాలను,భారత చట్టాలను వివరించి జాగ్రత్తపరచాలని అన్నారు.స్వయాన తాను వ్యసన విముక్తులై తమ తోటి సహోదరులను వేసన్న విముక్తులు అవ్వడానికి దిశ నిర్దేశం చేయాలని అన్నారు.పెద్ద చదువులు చదివిన యువతి యువకులు,సివిల్స్,గ్రూప్ వన్,కానిస్టేబుల్,ఉన్నత స్థాయి అధికారులు అవ్వడానికి కంకణ బద్ధులై ఉండాలని యువకులకి దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో పరిసర గ్రామాల హిందూ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలి

సిపిఐ రాష్ట్ర నాయకుడుపానుగంటి పర్వతాలు డిమాండ్

ప్రజా గొంతుక /అక్టోబర్ 21 / రంగా రెడ్డి జిల్లా బ్యూరో



సిపిఐ రాష్ట్ర నాయకుడు పానుగంటి పర్వతాలు సోమవారం ఒక ప్రకటనలో, ప్రభుత్వ భూములను కబ్జా చేసిన భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఆయన పేర్కొన్నట్టు, శంషాబాద్ రెవిన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములపై పలు బడా బాబులు కన్నేసి, యధేచ్ఛగా రాత్రికి రాత్రి నక్షలను చెరిపి, కంచెలను తొలగిస్తూ ఆక్రమిస్తున్నారని ఆయన విమర్శించారు. సర్వే నెంబర్లు ప్రభుత్వ భూమిని కబ్జా చేయడానికి ప్రయత్నిస్తున్న నేపథ్యంలో, ఈ రియల్ ఎస్టేట్ మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన రెవెన్యూ అధికారులను కోరారు.ఈ పరిస్థితే రాష్ట్రీయ భూముల పరిరక్షణ కోసం కఠిన చర్యలు అవసరమని పానుగంటి పర్వతాలు తెలిపారు.

# జిల్లాలో ఓటర్ జాబితా సవరణ. 2024-25.ప్రణాళిక బద్ధంగా ఉండాలి.

రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సూచన
ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. కరుణాకర్. అక్టోబర్ 21.24.







జిల్లాల్లో ఓటర్ జాబితా సవరణ 2024-25 సంబంధించి ప్రణాళికాబద్ధంగా స్వీప్ కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.సోమవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి గ్రాడ్యుయేట్ , టీచర్స్ ఎమ్మెల్సీ స్థానాల ఓటరు రూపకల్పన పై జిల్లాల కలెక్టర్ లకు వీడియో సమావేశం ద్వారా శిక్షణ అందించారు. సమీకృత జిల్లాల సముదాయం కామారెడ్డి నుండి జిల్లా కలెక్టర్, ఆర్డీఓ, సిబ్బంది పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుకు వస్తున్న దరఖాస్తుల విచారణ మిషన్ మోడ్ లో పూర్తి చేయాలని అన్నారు. ఉమ్మడి మెదక్- నిజామాబాద్- అదిలాబాద్- కరీంనగర్ జిల్లాల పట్టభద్రుల స్థానానికి లక్ష దరఖాస్తులు, టీచర్ల స్థానానికి 2046 దరఖాస్తులు రాగా, 7 వేల పట్టభద్రుల దరఖాస్తులు మాత్రమే విచారణ పూర్తి అయ్యాయని, వరంగల్- ఖమ్మం -నల్గొండ జిల్లాలో ఉపాధ్యాయుల స్థానానికి 2730 దరఖాస్తులు రాగా అన్ని పెండింగ్ లో ఉన్నాయని అన్నారు. పెండింగ్ ఎమ్మెల్సీ స్థానాల ఓటర్ నమోదు దరఖాస్తులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ లను ఆదేశించారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న ఎమ్మెల్సీ స్థానాల ఎన్నికలలో పాల్గొనేందుకు అర్హులైన ఓటర్లు తమ పేర్లను ఓటరు జాబితాలో నవంబర్ 6 లోపు నమోదు చేయాలని అన్నారు.ఓటర్ జాబితా సవరణ 2024-25 కోసం స్వీప్ కార్యక్రమాలు పక్కాగా చేపట్టాలని, దీని కోసం ప్రత్యేకంగా నోడల్ అధికారులు నియమించాలని అన్నారు. జనవరి 1, 2025 నాటికి 18 సంవత్సరాలు నిండే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా ఓటు హక్కు కల్పించాలని అన్నారు. యువ ఓటర్ల నమోదు తో పాటు దివ్యాంగులు, థర్డ్ జెండర్, సెక్స్ వర్కర్స్ మొదలగు వర్గాలు, ఆదివాసీ, గిరిజనుల ఓటర్ల నమోదు ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు.ఓటర్ జాబితా రూపకల్పన పై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమన్వయం చేసుకోవాలని, ఏ ఒక్కరిని వదల కుండా ప్రతీ ఒక్కరికీ ఓటు హక్కు కల్పించాలని అన్నారు. అక్టోబర్ 29న డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల చేయడం జరుగుతుందని, దీనిపై అభ్యంతరాలను, నూతన ఓటర్ నమోదు దరఖాస్తులను నవంబర్ 29 వరకు స్వీకరిస్తామని, డిసెంబర్ 26 వరకు అభ్యంతరాలను పరిష్కరించి జనవరి 6న తుది ఓటర్ జాబితా ప్రచురించాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, 1-1-2025 నాటికి 18 ఏళ్లు నిండే ప్రతీ ఒక్కరి పేరును ఓటరు జాబితాలో ఎన్రోల్మెంట్ లను వేగవంతం చేయాలని అన్నారు. అలాగే గ్రాడ్యుయేట్, టీచర్స్ ఎన్రోల్మెంట్ కూడా వేగవంతం చేయాలని అన్నారు. స్వీప్ కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికలను సిద్ధం చేయాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కామారెడ్డి ఆర్డీఓ రంగనాథ్ రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి, స్వీప్ నోడల్ అధికారి సురేందర్, తహసీల్దార్లు, ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# సిమెంటు పరిశ్రమ ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు తీయొద్దు



ఐలు .జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి
యాదాద్రి భువనగిరి జిల్లా అక్టోబర్ 21 ప్రజా గొంతుక ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లాలోని రామన్నపేట మండలంలో అంబుజా సిమెంట్ పరిశ్రమకు వ్యతిరేకంగా ఈనెల 23న జరిగే ప్రజాభిప్రాయ సేకరణ మండల ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో హాజరై పరిశ్రమకు వ్యతిరేకంగా నినందించాలని అఖిలభారత న్యాయవాదుల సంఘం ఐలు. జిల్లా అధ్యక్షులు మామిడి వెంకట్ రెడ్డి కోరారు రామన్నపేటలో స్థానిక వర్కర్స్ వర్తక సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే మూసి విష జలాలతో ఇబ్బంది పడుతున్న రామన్నపేట. పరిసర గ్రామాలు ఇప్పుడు కాలుష్యభరితమైన సిమెంట్ పరిశ్రమంలో ఏర్పాటు చేయడంపై తీవ్రమైన శ్వాస కోస వ్యాధులు అనేక.రోగాలు వచ్చే. ప్రమాదం ఉందన్నారు ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ మండల కో కన్వీనర్ మాజీ ఎంపిటిసి ఎండి రేహాన్ వర్ధక సంఘం నాయకులు బాబు కందుల హనుమంతు కాంసెట్టి రాంబాబు తదితరులు పాల్గొన్నారు

# సుల్తానాబాద్ కోర్టు ఏజీపీగా దూడం ఆంజనేయులు.

## ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు నూతన అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా సీనియర్ న్యాయవాది దూడం ఆంజనేయులును నియమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల సంఖ్య: 543 ద్వారా ప్రభుత్వ న్యాయ కార్యదర్శి రేండ్ల తిరుపతి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీహర్ష ఉత్తర్వులు జారీ చేయగా సోమవారం దూడం ఆంజనేయులు బాధ్యతలు చేపట్టారు. అనంతరం జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు, ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్ తో పాటు పలువురు న్యాయవాదులు ఆంజనేయులును అభినందించారు.

# పుట్టినరోజు నాడు ఆకలితో ఉన్నవారికి అన్న దానం కార్యక్రమం.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



సుల్తానాబాద్ పట్టణ కి చెందిన కుందారపు స్వరూప- శ్రీనివాస్ ల కూతురు రిషిత పుట్టినరోజు సందర్భంగా సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలో సోమవారం రోజున మానసిక వికలాంగులకు

అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ మాట్లాడుతూ పుట్టినరోజు అంటే అంగులు ఆడంబరాలు చేయకుండా ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టాలని అలాగే పుట్టినరోజు అయితే ఏ దానం చేసినా రాని పుణ్యం కేవలం అన్నదానం చేస్తేనే వస్తుందని అన్నారు .ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గోలి శ్రీనివాస్, సెంటర్ ఇన్చార్జి బండపల్లి శ్రీనివాస్, సరూప. ఆయమ్మ, సెంటర్ సిబ్బంది పాల్గొన్నారు..

# ప్రజావాణికి వచ్చే ఫిర్యాదులను ఆయా శాఖ అధికారులు. పరిష్కరించాలి. జిల్లా. కలెక్టర్. ఆశీష్ సంఘ్వాన్.



ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. అక్టోబర్ 21.24

ప్రజావాణి కి వచ్చే దరఖాస్తు దారుల అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని పలు ప్రాంతాల ప్రజలు వారి సమస్యలపై దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తులను ఆయా శాఖల అధికారులు అర్జీ దారుని సమస్యను పరిశీలించి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ రోజు (56) పలు సమస్యలపై దరఖాస్తులు రావడం జరిగిందని తెలిపారు. ఈ ప్రజావాణి లో జడ్పీ సి.ఈ.ఒ. చందర్, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అమరవీర పోలీసులకు ఘన నివాళి




ప్రజా గొంతుక న్యూస్ నర్మెట /పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని నర్మెట్ట మండల కేంద్రంలోని చౌరస్తా స్తూపం వద్ద ఎస్సై నైనాల నగేష్ సిబ్బందితో కలిసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోలీసుల త్యాగాలను గుర్తు గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఏ ఎస్ ఐ,, ప్రవీణ్, ధనుంజయ్ తదితరులు పాల్గొన్నారు

# స్టార్ బ్యాంకెట్ హాల్ ను ఏర్పాటు చేయడం అభినందనీయం



మాజీ మంత్రి రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి
ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

స్టార్ బ్యాంకెట్ హాల్ ఏసీ లగ్జరీ రూమ్స్ ను ఏర్పాటు చేయడం అభినందనీయమని మాజీమంత్రి సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డు సమీపంలో గౌస్ భాయ్ ఆధ్వర్యంలో సోమవారం నూతనంగా ఏర్పాటు చేసిన స్టార్ బ్యాంకెట్ హాల్ ను ప్రారంభించి మాట్లాడారు. సూర్యాపేట జిల్లా కేంద్రం దినదినాభివృద్ధి ఎంతో చెందుతుందని ఆధుక హంగులతో ఆకర్షణీయంగా ఏర్పాటు చేయడం హర్షణీయమని, సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా పట్టణ ప్రజలకు, వివాహా, బర్త్ డే శుభకార్యాలకు, అందుబాటులో ఎంతగానో ఉపయోగపడుతుందని చెప్పారు. వృత్తిగా భావిస్తూ ప్రజల మన్ననలను పొందుతూ రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, పబ్లిక్ క్లబ్ సెక్రటరీ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేనారెడ్డి, పోతు భాస్కర్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు చకిలం రాజేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు అంజద్ అలీ, కౌన్సిలర్ యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బైరు శైలేందర్ గౌడ్, కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, చెంచల శ్రీనివాస్, అక్కినపల్లి జానయ్య, పందిరి మల్లేష్, రావుల రాంబాబు, నాగుల వాసు, ఆలేటి మాణిక్యం, అసరర్, సాజిద్, రాపర్తి వెంకటేష్, తన్వీర్, చింత వెంకన్న, డాక్టర్ బాయ్, తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసిన హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు


## ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి :-



సచివాలయంలో పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం చేసిన హెల్పింగ్ హాండ్స్ ఉద్యోగులు నల్గొండ నివాసి అయిన సి.హెచ్. పవన్ తేజ్ కు మెడిసిటి మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ సీట్ లభించింది. కానీ తల్లి ఆనారోగ్య కారణాల వలన కాలేజీలో చెల్లించాల్సిన రుసుము మొదలగునవి చెల్లించలేని స్థితిలో కుటుంబం ఉందని దాతల కోసం ఎదురుచూస్తున్నాడు. అలాగే మహబూబాబాద్ జిల్లాకు చెందిన బి.శ్రీకాంత్ అనే విద్యార్థికి నిజాం కాలేజీ యందు పి.జి.సీట్ లభించింది, కానీ పేదరికం కారణంగా హాస్టల్ ఫీజు కూడా చెల్లించలేని స్థితిలో కుటుంబం ఉందని, సహాయం చేయవలసిందిగా హెల్పింగ్ హాండ్స్ సంఘాన్ని కోరగా సోమవారం హైదరాబాద్ లోని డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ ఎస్సి,ఎస్టీ ఎంప్లాయిస్ హెల్పింగ్ హాండ్స్ అసోసియేషన్ తరపున అధ్యక్షులు గాయక్వాడ్ తులసీదాస్ మాంగ్ సభ్యుల సమక్షంలో వైద్య విద్యార్థికి రూపాయలు 25,000, పీజీ విద్యార్థికి రూపాయలు 8,000 నగదును చెక్కు రూపంలో ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనరల్ సెక్రటరీ ప్రేమ్, కోశాధికారి బి.గుణవంత్, సంయుక్త కార్యదర్శి జి.ప్రశాంత్ కుమార్, కే.స్వామి,బి.సోమన్న,కే.పరశు రామ్, హెల్పింగ్ హాండ్స్ సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన ఎం డి ఓ,ను కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ బోనకల్ ప్రతినిధి. మంద అశోక్



బోనకల్ మండల కేంద్రంలో మండలానికి కొత్తగా వచ్చిన ఎండిఓ రమాదేవి ని గోవిందాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కలవడం జరిగినది. కలిసి గ్రామంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సహకారంతో జరుగుతున్న ఆరు కోట్ల రూపాయల రోడ్డు విస్తరణ పనులను వివరించటం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు భాగం పాపారావు మండల నాయకులు భాగం నాగేశ్వరరావు ఎస్సీ సెల్ అధ్యక్షులు గండ మాల రాయప్పభాగం రాధాకృష్ణమూర్తి మొదలగు వారు పాల్గొన్నారు.

## టి యు ఎఫ్ భువనగిరి జిల్లా అధికార ప్రతినిధిగా శంకరయ్య



**ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్**

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం చిన్న రావులపల్లి గ్రామానికి చెందిన సోమవారం శంకరయ్యను. యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం అధికార ప్రతినిధిగా నియమించడం జరిగింది. శంకరయ్య మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమాలలో అనేక పోరాటాలలో పాల్గొన్నందుకు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నన్ను గుర్తించినందుకు తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ కు ధన్యవాదాలు తెలిపారు. నా మీద నమ్మకంతో యాదాద్రిభువనగిరి జిల్లా తరపున రాష్ట్ర.జిల్లా ఫోరం.పెద్దలందరికి సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల కొరకు నా వంతు కృషి చేస్తానని ప్రభుత్వం చెప్పిన విధంగా ఉద్యమకాలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ఆయన అన్నారు.

## చిన్న కల్వలలో చట్టాలపై ప్రజలకు అవగాహన సదస్సు.... జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

సుల్తానాబాద్ మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చిన్నకల్వల గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ, ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలని, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. వరకట్నానికి అరికట్టాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఎరుకొండ రమేష్, గ్రామ కార్యదర్శి రణధీర్ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం షట్టర్లు మూసివేసి రైతుల నిరసన




ప్రజా గొంతుక న్యూస్‌గండీడ్ అక్టోబర్ 21

గండీడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో పెద్ద ఎత్తున అక్రమాలు చోటు చేసుకున్నాయని రైతులు పెద్ద ఎత్తున నిరసన చేపట్టారు. సోమవారం ఉమ్మడి మండలంలోని రైతులు గండీడ్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చేరుకొని ఆందోళన చేశారు. సిబ్బందిని నిలదీశారు. బయటకి పంపించి షట్టర్లు మూసి తమ ఆందోళన కొనసాగించారు. రైతులు మాట్లాడుతూ తమ పేరున పిఎసిఎస్ లో ఖాతా లేకున్నప్పటికీ రుణం పొందినట్లు మెసేజ్ వస్తున్నాయని, చనిపోయిన వారి పేరున సైతం రుణం రెన్యువల్ చేయడం మాఫీ కావడం లాంటివి జరుగుతున్నాయని అన్నారు. పిఎసిఎస్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నేను వచ్చిన తర్వాత ఎలాంటి ఒక తప్పులు జరగలేదని సిబ్బంది నిర్లక్ష్యం సహించేది లేదని రైతులకు న్యాయం జరిగేలా చూస్తానని అన్నారు.




## అంతర్జాతీయ కరాటే పోటీల మాస్టర్ అవార్డు అందుకున్న తిమ్మాపూర్ శివ క్రిష్ణ గౌడ్



**ప్రజా గొంతుక / రంగారెడ్డి జిల్లా బ్యూరో**

తిమ్మాపూర్ కరాటే మాస్టర్ శివ క్రిష్ణ గౌడ్, ఇటీవల జరిగిన అంతర్జాతీయ కరాటే పోటీలలో 'బెస్ట్ మాస్టర్' అవార్డును అందుకున్నారు. ఈ అవార్డును సినీ హీరో సుమన్ తల్వార్ సోమవారం ప్రసాద్ ల్యాబ్‌లో నిర్వహించిన 'సముద్రుడు' మూవీ ప్రీ రిలీజ్ కార్యక్రమంలో అందజేశారు. ఈ సందర్భములో, శివ క్రిష్ణ గౌడ్ పై అభినందనలు తెలిపిన సుమన్, కరాటేలో చేసిన కృషిని కీర్తించారు. అంతర్జాతీయ స్థాయిలో కరాటే పోటీలలో సాధించిన విజయం, స్థానిక కరాటే సంఘానికి గర్వకారణమని అన్నారు. ఈ వేడుకకు పలువురు అతిథులు హాజరయ్యారు, కరాటే ప్రియులు శివ క్రిష్ణ గౌడ్ ను అభినందించారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత రెడ్డి.



**శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, అక్టోబర్ 21:**

మెదక్ జిల్లా. శివంపేట మండల పరిధిలోని పలువురు లబ్ధిదారులకు సోమవారం నర్సాపూర్ ఎమ్మెల్యే వాకిటి సునీత లక్ష్మారెడ్డి, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు. వివిధ కారణాలతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకున్న ఇద్దరు బాధితులకు ప్రభుత్వం నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు జిల్లా మాజీ జడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంతి చంద్ర గౌడ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రమణా గౌడ్, మాజీ ఎంపీపీ కల్లూరి హరికృష్ణ, మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్,నాగేశ్వరరావు, యాద గౌడ్, మహేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, సింగయ్య పల్లి గోపి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అయోడిన్ ఉప్పునే వాడండి అయోడిన్ లోప రుగ్మతలను అరికట్టండి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ప్రపంచ అయోడిన్ లోప రుగ్మతల నివారణ దినోత్సవం ను పురస్కరించుకొని ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల, పెద్దపల్లి యందు సెమినారు ఏర్పాటు చేసి దీని పై అవగాహన కల్పించడం జరిగినదని డాక్టర్ కె .ప్రమోద్ కుమార్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి పెద్దపల్లి అన్నారు. మనిషి రోజు తీసుకునే ఆహారంలో సూక్ష్మ మూలకం అయిన అయోడిన్ చాలా ముఖ్యమైనది. ఈ అయోడిన్ సూక్ష్మ ఖనిజము జీవక్రియ రేటును సమతుల్యం చేస్తూ థైరాయిడ్ ఉత్పత్తిని నియంత్రిస్తూ, ప్రోటీన్ జీవ క్రియలలో సహాయపడుతూ మరియు మెదడు అభివృద్ధికి ఎముకల పెరుగుదలకు సహాయపడుతుంది అని డాక్టర్ ఆర్. రాజమౌళి, ఎన్ .సి .డి. ప్రోగ్రాం అధికారి అన్నారు. రోజు తీసుకునే ఆహారంలో తగినంత 150 మైక్రో గ్రాములు అయోడిన్ లభ్యం కాదు కావున అయోడిన్ కల్పిన ఉప్పును వంటలలో వాడడం శ్రేయస్కరం. ఉప్పు లోని అయోడిన్ ఆవిరి కాకుండా ఉప్పు డబ్బా మూతను గట్టిగా పెట్టాలి. అయోడిన్ లోపం వలన గాయిటర్ వ్యాధి, ఐపో థైరాయిడిజం, హైపర్ థైరాయిడిజం, మృత శిశు జననాలు, బుద్ధి మాన్యముతో పిల్లలు పుట్టడం, పిల్లల్లో శారీరక మరియు మానసిక పెరుగుదల లేకపోవడం, గర్భస్రావాలు జరగడం లాంటి సమస్యలు ఏర్పడతాయని అన్నారు. అందుకే అయోడిన్ ఉప్పును వాడాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజమౌళి ఎన్సిడీ ప్రోగ్రామ్ ఆఫీసర్, గణేషన్ స్థానిక కళాశాల ప్రిన్సిపల్, అశోక్ వైస్ ప్రిన్సిపల్, మధుసూదన్ జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్-2, అధ్యాపక బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి సమాజ్ ఆధ్వర్యంలో జరిగే బిసి ఆత్మీయ సమ్మేళనానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నల్లగొండ జిల్లా: అక్టోబర్:21

బిసి టైమ్స్ %ు% బిసి సమాజ్ ఆధ్వర్యంలో ప్రతి నెలా చివరి ఆదివారం నాడు అనగా ఈనెల 27న హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో జరిగేలిబిసి కుల బాంధవుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్సీ చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న హాజరవనున్నారని బిసి సమాజ్ ఉమ్మడి నల్లగొండ జిల్లా కన్వీనర్ అనుముల నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న బిసి కుల బాంధవులు అత్యధిక సంఖ్యలో హాజరై బిసిల సమస్యల పరిష్కారానికి సలహాలు సూచనలు తెలియజేప్పి బిసిల ఐక్యతను చాటిచెప్పాలని, తద్వారా బిసిల రాజ్యాధికారానికి బాటలు వేయాలని తెలిపారు.

## ములుగు జిల్లా కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ఓపెన్ చేయాలని జిల్లా కలెక్టర్ ఆఫీస్ ఏవో కి వినతిపత్రం అందజేసిన సిపిఐ పార్టీ నాయకులు.



ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 21: ములుగు జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు ఎండి అంజాద్ పాషా పాల్గొని మాట్లాడుతూ, ములుగు జిల్లా కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు గడుస్తున్నా, సెంటర్లో పరికరాలు ఉండి ఉద్యోగులు లేక వందలాది మంది రోగులు వరంగల్ నగరానికి పోలేక మార్గ మధ్యంలో చనిపోతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ములుగు జిల్లా కలెక్టర్, రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని ములుగు జిల్లా కేంద్రంలో డయాలసిస్ సెంటర్ ను ఓపెన్ చేసి, రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శి బోడ రమేష్, మండల కమిటీ సభ్యురాలు కోయాడ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## ఉదన్ రావు పల్లి నూతన గ్రామ పంచాయతీని చేయాలి



ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి వినతి పత్రం
దోమ మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో

దోమ అనుబంధ గ్రామం ఉదన్ రావు పల్లి దోమకు రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న అనుబంధ గ్రామం గ్రామపంచాయతీ చేయాలని గ్రామస్తులు వినతి పత్రం అందజేయడం జరిగింది. గతంలో బి ఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా రామ్మోహన్ రెడ్డి గారికి. వినతి పత్రం అందజేశాము. అప్పట్లో గ్రామపంచాయతీ కాలేకపోవడం చాలా బాధాకరం తొలిసారిగా మోహన్ రెడ్డి ఎమ్మెల్యేగా గెలిచి ఉదాన్ రావుపల్లికి వచ్చి సీసీ రోడ్డు శంకుస్థాపన చేసి మాట ఇవ్వడం జరిగింది గ్రామపంచాయతీ చేస్తామని సునీత మహేందర్ రెడ్డి గారు కూడా అదే విధంగా చెప్పడం జరిగింది... 11,12. రెండు వార్డులు ఉదన్ రావు పల్లి ని 400 ఓటింగ్ ఉన్నందున గ్రామపంచాయతీ చేయాలని గ్రామస్తులు మండల అధ్యక్షులు విజయకుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారికి వినతి పత్రం ఇచ్చి గ్రామపంచాయతీ కావాలని కోరారు... ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య, గొల్ల రమేష్, శేఖర్ యాదగిరి,నవీన్ వినతి పత్రం అందజేశారు.

# రైతు భరోసా నిధులను విడుదల చేయాలి

బిఆర్ఎస్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాస్తారోకో
ప్రజా గొంతుక ప్రతినిధి/దుమ్ముగూడెం:



రైతు భరోసా నిధులను విడుదల చేసి రైతుల ఖాతాల్లో జమ చేయాలని బిఆర్ఎస్ పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రమైన లక్ష్మీనగరం ప్రధాన కూడలిలో సోమవారం ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు రాస్తారోకో ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు భరోసా పథకం ద్వారా రైతులకు 15000 రూపాయలను, రైతు రుణమాఫీ పథకం ద్వారా రైతులకు రెండు లక్షల రుణమాఫీ పథకాలను వెంటనే అమలు పరచాలనే నినాదాలతో భద్రాచలం డివిజన్ నాయకులు మానే రామకృష్ణ, రావులపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ రాస్తారోకో ని ఉద్దేశించి మానే రామకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటం కొరకు ప్రజలకు రైతులకు అడ్డగోలు హామీలు ఇచ్చి, అవి అమలుచేయటంలో విఫలమైయ్యారని, ముఖ్యంగా కెసిఆర్ ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన రైతుబంధు.. రైతులకు బిక్షమిస్తున్నారన్నన కాంగ్రెస్ నాయకులు ...అధికారంలోకి వొస్తే రైతులకు మూడుపంటలకు 15 వైయి ల రూపాయలు రైతు భరోసా పథకం ద్వారా ఇస్తామని ప్రజలను మోసం చేసి, అధికారంలోకి రాగానే ఇచ్చిన వాగ్దానాలను తుంగలో తొక్కి రైతులను నిండా ముంచారని అన్నారు. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేసేవరకు క్షేత్ర స్థాయిలో ప్రజలపక్షాన పోరాటం చేస్తామని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమలో జిల్లా నాయకులు రావుల పల్లి రాంప్రసాద్,మండల ప్రధాన కార్యదర్శి కణితి రాముడు,అధికార ప్రతినిధి ఎం. డి. జాని పాషా,ఉపాధ్యక్షులు తునికి కామేశ్వరరావు,అపక వీరాజ,సోషల్ మీడియా అద్యక్షులు దామెర్ల శ్రీనివాస్,రైతు సంఘం అధ్యక్షుడు జొగ వెంకట రమణ,ఎస్సీ సెల్ అద్యక్షులు మోతుకురి శ్రీకాంత్, యూత్ అధ్యక్ష కార్యదర్శులు అల్లాడి వెంకటేష్,జిలకర గంగరాజు,మైనార్టీ సెల్ కార్యదర్శి %ాఖ% ఖాదర్ పాషా,నాయకులు జంజూరి జయసింహ, భూక్యా చందు,కటిబొయిన వెంకటేశ్వరావు, సోడి కొండయ్య,రావుల పల్లి పృథ్వి,సాగి వర్మ,గోసంగి కిరణ్ ,లంకా శివ, కుర్సం సోమయ్య, సోయం కృష్ణ బాబు, పుడకలపల్లి శ్రీను,వాగే కృష్ణ, మండకం భూపతి, జంగిటీ రాము,బానోత్ నాగేశ్వరావు,కుమారికుంట్ల సూర్య,పాయం వెంకటేశ్వర్లు, శ్యమల సూర్యనారాయణ, అపాక వెంకటేష్,పూసం రాజేష్,పిట్ట పూర్ణయ్య, ఈటే వీరాజు,తదితరులు పాల్గొన్నారు.

# బ్యాంక్ ఖాతాదారులకు తెలియకుండా తన బ్యాంక్ అకౌంట్ లోకి డబ్బులు

## ట్రాన్స్ఫర్ చేయించుకున్న వ్యక్తి పై కేసు నమోదు.

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా




కోటపల్లి మండలం తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఖాతాదారులకు తెలియకుండా తన బ్యాంక్ అకౌంట్ లోకి డబ్బులు ట్రాన్స్ఫర్ చేయించుకున్న వ్యక్తి పైన కేస్ నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు కోటపల్లి %ూ×% రాజేందర్ తెలిపారు. కోటపల్లి మండలం కొండంపేట గ్రామానికి చెందిన గావిడి భీమయ్య ఈనెల 3న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కు తన అకౌంట్ లోకి రూ. 6వేల రూపాయలను డ్రా చేయడానికి వెళ్ళాడు. నిరక్షరాస్యుడైన భీమయ్య అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకున్న బ్యాంక్ వద్ద ఉన్న నక్కలపల్లి గ్రామానికి చెందిన చల్ల సాయిరెడ్డి అనే వ్యక్తి భీమయ్యా అకౌంట్ నుండి రూ. 6వేలు డ్రా చేసేందుకు విత్ డ్రా ఓచర్ రాయడంతో పాటు భీమయ్య అకౌంట్ లోని రూ. 59వేలు సాయి రెడ్డి అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయిస్తూ మరో ఓచర్ రాయడం జరిగింది. ఈ రెండు ఓచర్లను భీమయ్య బ్యాంక్ లోని క్యాషియర్ కి ఇవ్వగా భీమయ్యకు రూ. 6 వేలు ఇవ్వడంతో పాటు సాయి రెడ్డి అకౌంట్ కి రూ. 59 వేలు ట్రాన్స్ఫర్ చేయడం జరిగింది. ఇంటికి వెళ్లిన తర్వాత భీమయ్య ఈ విషయాన్ని గ్రహించి కోటపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కి వచ్చి ఆరా తీయగా సాయి రెడ్డి తన అకౌంట్ లోకి ఆ డబ్బులు ట్రాన్స్ఫర్ చేయించనట్లు వెల్లడి కాగా భీమయ్య కుమారుడు గావిడి సతీష్ కోటపల్లి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడం జరిగింది. సతీష్ పిర్యాదు మేరకు విచారణ జరపగా కోటపల్లి తెలంగాణ గ్రామీణ బ్యాంక్ లో సాయి రెడ్డి ఉంటూ 17 బ్యాంక్ అకౌంట్ ల నుండి రూ. 8,38,255 రూపాయలను తన అకౌంట్ లోకి ట్రాన్స్ఫర్ చేయించటం జరిగిందని విచారణ లో వెల్లడైంది. బ్యాంక్ వద్ద ఉంటూ అమాయక నిరక్షరాస్యుల అకౌంట్ లనుండి పెద్ద మొత్తము లో డబ్బులు తన అకౌంట్ కి ట్రాన్స్ఫర్ చేయించి మోసానికి పాల్పడినందుకు సాయి రెడ్డి పైన కేస్ నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై రాజేందర్ వివరించారు. అమాయకులను వారి అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసం చేయాలని చూస్తే కఠిన చర్యలు తప్పవని %ూ×% రాజేందర్ హెచ్చరించారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ...ఎమ్మెల్యే విజయరమణ రావు

బి.ఆర్.ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాన్ని విమర్శించిన...
బిఆర్ఎస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రండి
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఆర్.కే గార్డెన్స్ లో సోమవారం రోజున కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పత్రికా మరియు మీడియా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ చేయలేదని బి.ఆర్.ఎస్ నాయకులు తప్పుడు ప్రచారాన్ని విమర్శించిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు పత్రికా మరియు మీడియా సమావేశంలో ఎమ్మెల్యే విజయరమణా రావు మాట్లాడుతూ..బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మతిస్థిమితం లేకుండా పోయిందని విమర్శించారు. రైతు రుణమాఫీ జరగలేదని, రైతుబంధు ఇవ్వలేదని కేటీఆర్ పిలుపు ఇవ్వడంతో, ఆయన తాబేదారులు అక్కడక్కడ ధర్నాలు చేశారని అన్నారు. ధర్నాలు చేసే ముందు ఒక్కసారి ఆలోచించాలని, గత పది సంవత్సరాల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం రెండుసార్లు రైతు రుణమాఫీ చేస్తామని, మోసం చేసిన విషయాన్ని గుర్తు చేసుకోవాలన్నారు. 2014 ఎన్నికల సమయంలో లక్ష రూపాయల రుణమాఫీ చేస్తామని, 7 విడతల వారీగా చేయడంతో, చేసిన రుణమాఫీ వడ్డీకి కూడా సరిపోలేదన్నారు. 2018 ఎన్నికల సమయంలో, 2019లో రుణమాఫీ చేస్తామని, అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ ప్రభుత్వం 2021 వరకు రుణమాఫీ ఊసే ఎత్తలేదన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్ల చేసిన రుణమాఫీ 50 శాతానికి మించలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన పది నెలల కాలంలోనే 70 శాతం పైగా రైతులకు రుణమాఫీ చేశామని తెలిపారు. బిఆర్ఎస్ నాయకులకు దమ్ము ధైర్యం ఉంటే బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. గతంలో వారి ప్రభుత్వ హయంలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై క్వింటాలకు 10 నుండి 20 కిలోల వడ్ల కటింగ్ చేసిన బిఆర్ఎస్ నాయకులు ఏ ముఖం పెట్టుకొని రైతుల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇచ్చి, మోసం చేసి, పారిపోయే పార్టీ కాదని, ఇచ్చిన మాట ప్రకారం రైతులందరికీ రుణమాఫీ చేస్తామని, రైతు భరోసాను అందిస్తామని, సన్న వడ్లకు ఈ సీజన్ నుండే రూ,500 రూపాయల బోనస్ చెల్లిస్తామని స్పష్టం చేశారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని అన్నారు. అబద్ధాలు చెప్పడం, మోసం చేయడంలో ఆ పార్టీకి గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు ఇవ్వచ్చని అన్నారు.ఈ పత్రికా సమావేశంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ ఈర్ల స్వరూప, పలువురు మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ములుగు నియోజక వర్గంలో సి ఆర్ ఆర్, ఎం ఆర్ ఆర్ నిధులతో రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి సీతక్క



## డిసెంబర్ 9 లోగా రైతులందరికీ రుణమాఫీ.

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.

ములుగు అక్టోబర్ 21: ములుగు నియోజకవర్గంలో రోడ్ల మరమ్మతులు చేయవలసిన రోడ్లకు 21 కోట్ల 56 లక్షల సి ఆర్ ఆర్, ఎం.ఆర్ ఆర్ రూపాయలతో మంజూరు చేసి పనులను ప్రారంభించడం జరిగిందని, ఈ సంవత్సరం డిసెంబర్ 9 లోగా రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణాలన్నీ మాఫీ చేయడం జరుగుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ దివాకర్ టీ.ఎస్ కలసి వెంకట పూర్ జెడ్ పి హెచ్ ఎస్ లో కంప్యూటర్ ల్యాబ్, (సి ఎస్ ఆర్ నిధులు మౌరిటెక్ ఐటి సంస్థ సౌజన్యం) 10 కంప్యూటర్లతో ప్రారంభించారు.అనంతరం గోవిందరావుపేట, ఎస్ ఎస్ తాడ్వాయి మండలాల్లో 21 కోట్ల 56 లక్షల సి ఆర్ ఆర్, ఎం.ఆర్ ఆర్ రూపాయలతో15 రహదారుల ప్రత్యేక మరమత్తు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ విద్యార్థులు నూతన పరిజ్ఞాన విద్యను నేర్చుకోవడానికి ప్రయత్నించా లని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను నెరవేర్చుతూ వేలాది మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతున్నదని, ములుగు జిల్లాలో 176 మందికి ఉపాధ్యాయ పోస్టులు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యను అందించడానికి అన్ని చర్యలు తీసుకోవడంతో పాటు అన్ని కులాల విద్యార్థినీ విద్యార్థులు ఒకే చోట విద్యను అభ్యసించడానికి ఇటీవల ఇంచర్ల గ్రామ సమీపంలో 125 కోట్ల రూపాయలతో నిర్మించే ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.రైతులు ఇబ్బందులు గురికాకుండా పంట పొలాలకు వెళ్లడానికి రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడంతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు రోడ్డు సౌకర్యం ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అటవీ ప్రాంతాలలో పాఠశాలల, ఆస్పత్రుల భవనాల నిర్మాణం కోసం అనుమతి ఇవ్వక పోవడంతో నూతనంగా అటవీ ప్రాంతంలో కంటైనర్ పాఠశాలను, ఆసుపత్రిని ఏర్పాటు చేశామని తెలిపారు. ములుగు నియోజకవర్గం 75 శాతం అటవీ ప్రాంతంతో కూడి ఉండడంతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆటంకం కలుగుతున్నదని, దీనిపై తాను స్వయంగా కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించడానికి కృషి చేశానని తెలిపారు. జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా విద్య వైద్యం మెరుగుపరచడంతో పాటు రోడ్డు సౌకర్యాలకు ప్రత్యేక కార్యచరణ రూపొందించడం జరిగిందని అన్నారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ప్రవర్తనను ఆధారంగా చేసుకుని విద్యార్థులు ముందుకు పోతారని ఉపాధ్యాయులు మంచి పరివర్తన కలిగి విద్యార్థులను ఉన్నత శిఖరాలకు ఎదిగే విధంగా చర్యలు తీసుకో వాలని మంత్రి అన్నారు. గోవిందరావు పేట లో కల్యాణ లక్ష్మి చెక్కులను 13 మంది లబ్దిదారులకు,తాడ్వాయి రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదిముభారక్ చెక్కులను 35 మంది లబ్దిదారులకుమంత్రి సీతక్క చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో పంచాయితి రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డి ఈ ఓ పాణిని, మౌరిటెక్ ఐటి కంపని ప్రతినిధులు నందమోహన్, మనోజ్ కుమార్, హెడ్మాస్టర్ రాధిక, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు ఫరీద బేగం, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ప్రజా ప్రతినిధులు, విద్యార్థినీ, విద్యార్థులు, కల్యాణ లక్ష్మి, షాదిముబారక్ పొందిన లబ్ధిదారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు

రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ
వరంగల్, అక్టోబర్ 21 (ప్రజా గొంతుక):





కల్లుగీత కార్మికుల భద్రతకే కాటమయ్య కిట్లు అందిస్తున్నామని, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. సోమవారం వరంగల్ ఏనుమాముల మార్కెట్ యార్డ్ ప్రాంగణంలో బిసి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వరంగల్ తూర్పు నియోజకవర్గ కాటమయ్య రక్షక కవచ కిట్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా తో కలిసి గీత కార్మికులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో కులవృత్తులకు అన్ని విధాలా చేయూత అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బలహీనవర్గాల అభ్యున్నతే, ప్రభుత్వ ధ్యేయమని మంత్రి తెలిపారు. కల్లు గీత కార్మికుల ప్రాణాలకు ప్రజా ప్రభుత్వ అభయ హస్తం కాటమయ్య రక్షణ కవచమని ఆయన అన్నారు. కల్లు గీత కార్మికుల రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసిందని, ఇక నుంచి కార్మికుడు చెట్టుపై నుంచి కిందపడి ప్రాణాలు కోల్పోకుండా ఉండేందుకు ప్రత్యేక కిట్లను తయారు చేసిందని, కాటమయ్య రక్షణ కవచం పేరిట 6 పరికరాలున్న కిట్‌ను సిద్ధం చేసిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మికుల సహకార ఆర్థిక సంస్థ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని 10 వేల మంది గీత కార్మికులకు కాటమయ్య కిట్లను పంపిణీ చేస్తున్నామని, వరంగల్ జిల్లాలో 55 లక్షల రూపాయల వ్యయంతో 550 మంది కల్లుగీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తున్నట్లు అందులో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 116 లబ్ధిదారులకు సోమవారం భద్రత కిట్లను పంపిణీ చేయడం జరుగిందన్నారు. ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. గీత కార్మికులు ప్రమాదవశాత్తు మరణిస్తే 25 వేల రూపాయలు, ప్రమాదం జరిగితే 15 వేల రూపాయలు పరిహారం,ప్రమాదానికి గురై మరణించిన గీత కార్మికులకు రూ. 5 లక్షలు ఎక్స్ గ్రేషియా ఇస్తున్నట్లు మంత్రి తెలిపారు. అంతకుముందు గీత కార్మికుడు ప్రయోగాత్మకంగాకాటమయ్య భద్రత కిట్ ధరించి చెట్టు ఎక్కిన తీరును మంత్రి, కలెక్టర్ లు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పోశాల పద్మ, భోగి సువర్ణ, చింతాకుల అనిల్, ఉమా దామోదర్ యాదవ్, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పాలత, జిల్లా ఆబ్కారీ అధికారి చంద్రశేఖర్, గౌడ సంఘ నాయకులు నర్సయ్య, శ్రీనివాస్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ధరణిలో రైతు పేర్లను తొలగించి రైతు బంధు రాకుండా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే



ప్రజా గొంతుక :ఇబ్రహీంపట్నం

దసరా సమ్మేళనంలో పాల్గొన్న మాజీ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ పోరాడవలసిన కమ్యూనిస్టులు ఎక్కడ అని మాట్లాడడం అంటే కమ్యూనిస్టులను కాదనుకున్న బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం కోల్పోయిన తరువాత కమ్యూనిస్టులు గుర్తుకొచ్చినట్టు ఉంది అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బోడ సామేలు అన్నారు. కమ్యూనిస్టుల పోరాటంతో ప్రజలు సాధించుకున్న ప్రభుత్వ భూములకు పట్టాలు పొంది జీవనోపాధి పొందుతున్న ఎస్సీ ఎస్టీ బీసీ పేద రైతుల పేర్లను ధరణిలో తొలగించి రైతుబంధు రాకుండా చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వమే.అధికారంలో ఉన్న సందర్భంగా ధరణిలో పేర్లు కోల్పోయిన వేల మంది రైతులు చనిపోయిన ఆ కుటుంబాలు కుటుంబ పెద్దను కోల్పోయిన రైతులకు రైతు బీమా రాకుండా చేసింది.మీరు కాదా కేటీఆర్ ప్రశ్నించారు. యాచారం కందుకూరు మండలాలలో మండలంలో ఫార్మసిటిని తీసుకొచ్చి పేదల నుండి 19 వేల ఎకరాల భూములకు సరైన రేటు ఇవ్వకుండా రైతుల భూములను గుంజుకుంటున్న సందర్భంగా రైతులకు అండగా నిలబడ్డది కమ్యూనిస్టు పార్టీ మర్చిపోయావా కమ్యూనిస్టులు నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటం చేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేనప్పుడు ఫార్మాసిటీ పేరుతో బిఆర్ఎస్ రైతులను దగా చేస్తుంది మా పార్టీ అధికారంలోకి వస్తే ఫార్మాసిటీ లో భూములు కోల్పోయిన రైతుల భూములను తిరిగి రైతులకే ఇస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ పేరుతో పెట్టుబడిదారులకు అండగా ఉంటూ రైతులకు భూములను ఇవ్వకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కూడా రైతులను మరోసారి మోసం చేసింది. దేవుళ్ళ మీద ఒట్టేసి చెప్పిన రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా ఇవ్వలేమని చెప్పడం అంటే రైతులను మోసం చేయడమే ఆయన అన్నారు.

# అమరవీరుల కుటుంబాలకు పోలీసు శాఖ ఎప్పటికీ రుణపడి ఉండాలి



ప్రజా గొంతుక న్యూస్
ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు పోలీస్ అమరవీరుల దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ జితేష్.వి.పాటిల్ ఐఏఎస్ పాల్గొన్నారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ కలెక్టర్ ని ఆహ్వానించిన అనంతరం పెరేడ్ కమాండర్ లాల్ బాబు ఆధ్వర్యంలోని సాయుధ దళ పోలీసులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమర వీరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు.ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని,శాంతిభద్రతల పరిరక్షణతో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ,ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించి ప్రజలకు ప్రత్యక్షంగా సేవలందించడంలో ఎల్లప్పుడు పోలీస్ శాఖ ముందు ఉంటుందని అన్నారు.శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని,మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉండటమే ప్రధాన కారణమని అన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈ రోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు.ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని,శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని.అక్టోబర్ 21 అంటే పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం.1959లో చైనా దురాక్రమణను భారత సైన్యం సమర్థంగా తిప్పి కొట్టిన రోజని తెలిపారు.

# ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలి

ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు
ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ప్రజా సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ అన్నారు. సోమవారం అదనపు కలెక్టర్ లు జే.అరుణశ్రీ జి.వి.శ్యామ్ ప్రసాద్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పాల్గొన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరించి సంబంధిత శాఖలకు అదనపు కలెక్టర్ లు కేటాయించి ప్రజల సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ( 33 ) దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ లు తెలిపారు. ఓదెల మండలం ఇందుర్తి గ్రామానికి చెందిన దోడ్డె ఓదెలు సర్వే నెంబర్ 156 ఖాతా నెంబర్ 1001 లో 33 గుంటల వ్యవసాయ భూమి ప్రభుత్వం ద్వారా పొంది సాగు చేస్తున్నానని, ఇట్టి భూమిని 6 గుంటల మేర ఇతరులు ఆక్రమించారని సర్వేయర్ ద్వారా కొలతలు జరిపి హద్దులు నిర్ణయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఓదెలు మండల తహసిల్దార్ రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.శ్రీరాంపూర్ మండలానికి చెందిన వేనిశెట్టి రమేష్ రెవెన్యూ గ్రామ శివారు సర్వే నెంబర్ 167/ఏం/2 లోని తన పేరు మీద ఉన్న రెండు ఎకరాల 8 గుంటల భూమి ఇతరులకు అమ్మకుండా ఇనుగాల రాములు ఇబ్బందులకు గురి చేస్తున్నారని, కావున తనను వేధింపుల నుంచి రక్షించే ఇతరులకు రిజిస్ట్రేషన్ చేసుకునే విధంగా తగు ఆదేశాలు ఇప్పించగలరని కోరుతూ దరఖాస్తు చేసుకోగా శ్రీరాంపూర్ తాసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. అంతర్గాం మండలం పొట్యాల గ్రామానికి చెందిన మల్లేష్ గత సంవత్సరం తన కూతురి వివాహం చేశానని, కళ్యాణ లక్ష్మి చెక్కు గురించి అంతర్గాం రెవెన్యూ ఇన్స్పెక్టర్ ను అడిగితే నాకు రాదని చెబుతున్నారని, తాను అన్ని విధాల కళ్యాణ లక్ష్మి చెక్కు పొందేందుకు అర్హుడనని, తనకు చెక్కు వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పెద్దపల్లి రెవెన్యూ డివిజన్ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గోన్నారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి "కృషి చేస్తా"

వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు
ఎమ్మెల్యే నాగరాజు ను మర్యాదపూర్వకంగా కలిసిన వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ



వరంగల్, అక్టోబర్ 21 (ప్రజా గొంతుక):

వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. సోమవారం వరంగల్ నగరంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులో వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ను వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ నూతన కమిటీ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులను ఎమ్మెల్యే నాగరాజు అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జర్నలిస్టులు అందరు సమన్వయంతో పని చేస్తూ.. ముందుకెళ్లాలని అన్నారు. విలువలతో కూడిన జర్నలిజంతో ప్రజల మన్ననలు పొందుతూ.. ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా నిలవాలని సూచించారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి త్వరలోనే వివిధ సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టి అర్హులైన జర్నలిస్టులకు అందజేయనున్నట్లు హామీ ఇచ్చారు. ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతీ సంక్షేమ పథకాలలో జర్నలిస్టులకు కూడా అందే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట ప్రెస్ క్లబ్ (ప్రింట్ మీడియా) గౌరవ అధ్యక్షుడు ఐత ప్రవీణ్ కుమార్, అధ్యక్షుడు మల్లెపాక కుమార్, ప్రధాన కార్యదర్శి నాంపల్లి మల్లేశం, ఉపాధ్యక్షులు బుర్ర వెంకటరమణ, మునుకుంట్ల దేవేందర్, కార్యదర్శి బండారి విక్రమ్, కోశాధికారి పిట్టల భాస్కర్, ప్రచార సమన్వయ కర్త పసునూరి మురళి, ముఖ్య సలహాదారు బిర్రు కరుణాకర్, కార్యవర్గ సభ్యులు గడ్డం నాగరాజు, కత్తి వేణు కుమార్, ఆభర్ల రాజ కొమురయ్య, హరీష్ తదితరులు పాల్గొన్నారు

# రైతులకు ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు...

# అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :







జిల్లాలోని రైతులకు ఎటువంటి ఇబ్బందులు కల్గకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్ అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా సహకార అధికారి కార్యాలయంలో పెద్దపల్లి సర్కిల్లోని 4 మండలాల పరిధిలోని దాన్యం కొనుగోలు కేంద్రాల అధికారులతో నిర్వహించిన ఖరీఫ్ 2024-25 ధాన్యం కొనుగోలు సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు.పెద్దపల్లి సర్కిల్ లోని పెద్దపల్లి, ధర్మారం, శ్రీరాంపూర్, ఓదెల మండలాలలో ఏర్పాటు చేస్తున్న 101 కొనుగోలు కేంద్రాలలో చేస్తున్న ఏర్పాటుల గురించి అధికారులు వివరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ జి.వి.శ్యామ్ లాల్ మాట్లాడుతూ,ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతుల కల్పన పూర్తి చేయాలని , కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల దగ్గర పరిసరాలను శుభ్రం చేయాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకాల ధాన్యం కొనుగోలు వివరాలను టామ్ టామ్ చేయాలని తెలిపారు.కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర , రైతులు తీసుకురావాల్సిన డాక్యుమెంట్లు మొదల వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. సన్న రకం దాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ పరిశీలించి కాంటా పెట్టాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హామాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల, పి.ఏ.సి.ఎస్. సెక్రటరీలు, కొనుగోలు కేంద్రాల ఇంచార్జీలు, మానిటరింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లక్షలమంది పేద విద్యార్థుల భవిశ్యత్తుతో కాంగ్రెస్ చెలగాటం

పెండింగులో ఉన్న స్కాలరుషిప్పులపై తాత్సారమెందుకు..

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



లక్షలమంది విద్యార్థుల జీవితాలతో కాంగ్రెస్ పార్టీ చెలగాటమాడుతోందని, ఆ పరిస్థితే వస్తే చూస్తూ ఊరుకోబోమని భారతీయ జనతా పార్టీ అనుబంద యువజన విభాగం బిజెవైం జిల్లా ప్రధాన కార్యదర్శి శివంగారి సతీష్ తేల్చిచెప్పారు. పెండింగులో ఉన్న ఫీజు రీఎంబర్సుమెంట్, స్కాలరుషిప్పులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం బసుస్టాండ్ వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా సతీష్ మాట్లాడుతూ, సంవత్సరాల తరబడి ఫీజు రీఎంబర్సుమెంటు, స్కాలరుషిప్పులు విడుదల కాకపోవడం వల్ల రూ.7వేల5వందల కోట్లు పెండింగులో ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావొస్తున్నా బకాయిలను చెల్లించకుండా నిర్లక్ష్యపూరితంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరు పేద విద్యార్థుల జీవితాల పట్ల శాపంగా మారిందని మండిపడ్డారు. ఫీజు రీఎంబర్సుమెంటు, స్కాలరుషిప్పులు పేద విద్యార్థులకు సంజీవనితో సమానమని, వాటిని విడుదల చేయకపోవడం విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రగా ప్రభుత్వం పాటుపడుతున్నట్లు తాము భావిస్తున్నమని అన్నారు. ఫీజులు చెల్లిస్తే కానీ సర్టిఫికెట్స్ ఇవ్వమంటూ కళాశాల యాజమాన్యాలు విద్యార్థులను ఒత్తిడికి గురి చేస్తున్నా, ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మరోవైపు ఫీజు రీఎంబర్సుమెంటు బకాయిలు చెల్లిస్తే తప్పా కళాశాలలు నడపలేని స్థితికు చేరుకున్నాయని వివరించారు. చిత్తశుదిలేని కాంగ్రెస్ నాయకుల పరిపాలన వలన విద్యార్థులు బలయ్యే పరిస్థితి దాపురించిందని అసహనం వ్యక్తం చేశారు. విద్యాలయాలను, విద్యావ్యవస్థను పటిష్ట పర్చాల్సిన ప్రభుత్వం విద్యను అంధకారంలోకి నెట్టి, నూతనంగా ఇంటర్నేషనల్ పాఠశాలలు, యూనివర్సిటీలంటూ కొత్త హామీలతో చేతులు దులుపుకుంటుందని ధ్వజమెత్తారు. సమస్యను పరిష్కరించాలని అధికారులకు వినతిపత్రాలు ఇస్తున్నా, ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్టులేదని ఎద్దేవా చేశారు. పెండింగులో ఉన్న ఫీజు రీఎంబర్సుమెంటు, స్కాలరుషిప్పులను వెంటనే విడుదల చేయాలని, లేనిపక్షంలో బిజెవైఎం ఆద్వర్యంలో భారీ ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. రాస్తారోకోలో బిజెవైఎం రాష్ట్ర నాయకులు బెజ్జంకి దిలీప్ కుమార్, జిల్లా దళితమోర్చ ప్రధాన కార్యదర్శి పల్లె సదానందం, పర్స సమ్మయ్య, సందీప్, అక్కెపల్లి క్రాంతికుమార్, సంతోష్, విజయ్, ఫహీమ్, వరప్రసాద్, యువమోర్చా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి సీతక్కను కలిసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 21: ములుగు జిల్లా కేంద్రం లోని, మంత్రి క్యాంప్ కార్యాలయం లో సోమవారం రాష్ట్ర మంత్రి సీతక్కను, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ తో పాటు, సభ్యులు మర్యాద పూర్వకంగా కలిశారు. కాగా, మంత్రి సీతక్క బాదం ప్రవీణ్ తో పాటు సభ్యులను శాలువాలతో సన్మానం చేసి అభినందనలు తెలియ జేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, జిల్లాలోని రైతుల అభివృద్ధికి రైస్ మిల్లర్స్ అసోసియేషన్ నిరంతరం శ్రమించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు సందర్భంలో మిల్లర్స్ రైతులను ఇబ్బంది లకు గురి చేయకుండా అసోసియేషన్ సభ్యులు చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం రైస్ మిల్లర్స్ తమ తమ సమస్య లపై మంత్రి సీతక్కతో మాట్లాడి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో రైస్ మిల్లర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు పల్లెపాటి సమ్మిరెడ్డి, ప్రధాన కార్యదర్శి సహోదరి రెడ్డి , కోశాధికారి ఎలగందుల మోహన్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ కొమురవెల్లి హరినాథ్ , ఉపాధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, అక్కల రఘోత్తం, సంయుక్త కార్యదర్శి భద్రయ్య, ఈసీ బాడీ మెంబర్ ఎల్ లక్ష్మీనారాయణ, బాయిల్డ్ మిల్లర్స్ శ్రవణ్ కుమార్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జీవో నెంబర్ 29 రద్దు చేస్తూ గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేయాలని...

## బీజేవైఎం అధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



పెద్దపల్లి పట్టణ కేంద్రంలోని కమాన్ చౌరస్తాలో బీజేవైఎం పట్టణ అధ్యక్షుడు కృష్ణవంశీ మరియు మండల అధ్యక్షుడు ఉమేష్ ఆధ్వర్యంలో గ్రూప్ వన్ అభ్యర్థులకు న్యాయం చేయాలని మరియు జీవో నెంబర్ 29 రద్దు చేయాలని కోరుతూ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగినది. బిజెపి బిజెవైఎం నాయకులు మాట్లాడుతూ టీఎస్పీఎస్సీ నియమాలకు విరుద్ధంగా సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రూప్ వన్ లో ఓబీసీలకు ఎస్సీ ,ఎస్టి లకు అన్యాయం చేస్తూ కేవలం ఓసీలకే మాత్రమే న్యాయం చేసేలా వచ్చిన జీవో నెంబర్ 29 రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నామని అన్నారు. గ్రూప్ 1 అభ్యర్థులకు న్యాయం చేయాలని బిజెపి ఆధ్వర్యంలో కోరుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు షీలార పర్వతాలు అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ పట్టణ అధ్యక్షుడు కావేటీ రాజగోపాల్ మండల అధ్యక్షులు మేకల శ్రీనివాస్ ఈర్ల శంకర్ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉప్పు కిరణ్ మండల ఎర్రల్ల శ్రీకాంత్ మండల ప్రధాన కార్యదర్శి రమేష్ గుడ్ల సతీష్ పెరిక సాగర్ వంశీ గదాసి సతీష్ వేణు పలువురు పాల్గొన్నారు.

# ఐదు నెలలు గడిచిన కొలిక్కిరాని శ్రీధర్ రెడ్డి హత్య కేసు

ప్రజా గొంతుక న్యూస్/చిన్నంబావి ప్రతినిధి/అక్టోబర్ 21:-



చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి, హత్య జరిగి ఐదు నెలలు గడుస్తున్న బాధిత కుటుంబానికి న్యాయం జరగని సందర్భంగా బీజేపీ పార్టీ మండల శాఖ ఆధ్వర్యం లో సోమవారం నాడు చిన్నంబావి మండల పోలీసు స్టేషన్ ముందు ధర్నా కి దిగారు. ఈ ధర్నా కార్యక్రమం లో బీజేపీ కొల్లాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లేని సుధాకర్ రావు, పాల్గొని మాట్లాడుతూ మంత్రి పాలిస్తున్న నియోజకవర్గంలో వారి సొంత మండలంలో ఒక నాయకుని హత్య జరిగి ఐదు నెలలు కావస్తున్నా ఇప్పటికీ న్యాయం దక్కకపోవడం ఈ కాంగ్రెస్ ప్రభుత్వనికి, మరియు స్థానిక మంత్రి కీ సిగ్గు చేటని అన్నారు. ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసి నెలలు గడుస్తున్న ఇప్పటి వరకు దోషులను పట్టుకోకపోవడం బాధకరమన్నారు. శ్రీధర్ రెడ్డి, కుటుంబానికి బీజేపీ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు. అనంతరం న్యాయ స్పందన వెంటనే రావాలని డిమాండ్ చేశారు. 20 రోజులలోగా నిందితులను పట్టుకోకపోతే నియోజకవర్గ ప్రజలందరి తో కలసి ఉద్యమం చేస్తామని అన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో ఎల్లేని తో పాటు బిజెపి పార్టీ మండల అధ్యక్షులు జగ్గారి శ్రీధర్ రెడ్డి, బిజెపి పార్టీ మండల నాయకులు ధార సింగ్, గోపాల్ నాయుడు, బీజేవైఎం మండల యువ నాయకుడు జింకల కిరణ్ కుమార్, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలి...

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ లో ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా జరిగే విధంగా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,, ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న వడ్ల , దొడ్డు వడ్లకు వేర్వేరు కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. సుల్తానాబాద్ ప్రాంతంలో వరి కోతలు ముందుగా జరిగే నేపథ్యంలో కొనుగోలు కేంద్రాల ప్రారంభించి సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. కొనుగోలు కేంద్రాలలో అవసరమైన గన్ని బ్యాగులు ,ప్యాడ్ క్లీనర్లు, తేమ యంత్రాలు, వెయింగ్ యంత్రాలు ఏర్పాటు చేయాలని , టెంట్, త్రాగు నీరు, కుర్చీలు మొదలగు సౌకర్యాలు కల్పించాలని అన్నారు. వర్షాల దృష్ట్యా అవసరమైన టార్పాలిన్ కవర్లు సిద్ధం చేసుకోవాలని అన్నారు. సన్న రకం దాన్యం నాణ్యత వివరాలను వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరిస్తారని అన్నారు. ఏ.ఈ.ఓ టోకెన్ నెంబర్, ధాన్యం రకం వివరాలు, ధాన్యం పరిమాణం, నాణ్యత మొదలగు అంశాల సర్టిఫికెట్ పరిశీలించి కాంట పెట్టాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర , రైతులు తీసుకురావాల్సిన దాక్యుమెంట్లు మొదల వివరాలు తెలియజేస్తూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అన్నారు. కోనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన హమాలీలు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వివరాలను ఆన్ లైన్ లో ఎంటర్ చేసి ట్రాక్ షీట్ జనరేట్ చేయాలని, రైతులకు 48 గంటల్లో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. కోనుగోలు కేంద్రాలలో గన్ని సంచులు అవసరం మేర పెట్టుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి శ్రీ మాల,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు

ప్రజాగొంతుక :అక్టోబర్ 21 : కోటపల్లి



కోటపల్లి మండలం" పుల్లగామ" గ్రామంలో సోమవారం నాబార్డ్ వారి సౌజన్యంతో "తెలంగాణ గ్రామీణ బ్యాంకు" ఆధ్వర్యంలో ఎం.వి రూరల్ ఫోక్ ఆర్ట్ ఆర్గనైజేషన్ కళాజాత బృందం వారు రైతులకు, స్వయం సహాయక సంఘం సభ్యులకు, గ్రామస్తులకు ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బ్యాంకు లో ఉన్నటువంటి స్కీమ్స్ గురించి, పథకాల గురించి, రుణాల గురించి, లోన్స్ గురించి ముఖ్యంగా సామాజిక భద్రతా పథకాల గురించి జీవన జ్యోతి భీమ యోజన పథకం, సురక్ష భీమా పథకం, అటల్ పెన్షన్ యోజన పథకం ఇన్సూరెన్స్ ల పథకాల గురించి మ్యాజిక్ షో ద్వారా మాటల ద్వారా, పాటల ద్వారా ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేశారు. ఖాతాదారులకు ఆన్లైన్ మోసాల పై అవగాహన కల్పించారు. బ్యాంకు పనితీరు ఖాతాదారుల సమస్యల పరిష్కారం కొరకు పిర్యాదు చేయాల్సిన అధికారులు మరియు వారి టోల్ ఫ్రీ నెంబర్ వివరాలగురించి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు సిర్సా శాఖా మేనేజర్ సుశాంత్ కుమార్, ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్ నాయక్, మరియు సిఏస్పీలు కాసర్ల విజయ్ కుమార్, అంబాల సుధాకర్, టిపిఎస్ సంతోష్, గ్రామస్థులు పాల్గొన్నారు.

# చిన్నోనిపల్లెరిజర్వాయర్ ద్వారాభూములుకోల్పోయిన ప్రజలకు మౌలిక సదుపాయాలుకల్పించాలి.

డాక్టర్,కురువ.విజయకుమార్.

ప్రజా గొంతుక న్యూస్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ జోగులాంబ గద్వాల.



జోగులాంబగద్వాలజిల్లా కేంద్రంలోని బి ఆర్ ఎస్,పార్టీకార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో డా.కురువ విజయ్ కుమార్,మాట్లాడుతూ..చిన్నోనిపల్లెరిజర్వాయర్ ద్వారాభూములుకోల్పోయిన నిరుపేదరైతులను అడ్డుపెట్టుకుని (244) ఎకరాలకుసంబంధించినప్రభుత్వభూమి,బంజరు భూములు ఎలాంటి వ్యవసాయం చేయని వారిపేర్లురెవెన్యూరికార్డులలో లేకుండా లేని భూములను ఉన్నట్లుగా చూపించిప్రభుత్వంనుండిరావలసిననష్టపరిహారండబ్బులుదోచుకోవడానికి,రెవెన్యూఅధికారులను అడ్డుపెట్టుకొనిస్థానిక మ్యెల్యే కృష్ణమోహన్ రెడ్డిఅధికారపార్టీనాయకులు కుట్ర చేస్తున్నారని డాక్టర్ కురువ విజయ్ కుమార్ దుయ్యబట్టారు



చట్టానికి విరుద్ధంగా ప్రభుత్వ భూములకు దొంగ పత్రాలు సృష్టించి ప్రభుత్వ సొమ్మును కాజేయడానికి చేసిన ప్రయత్నాన్ని గతంలో మాజీ మంత్రి వర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తిప్పికొట్టారనీ ఆయన గుర్తు చేశారు.ప్రభుత్వం మారడంతో ఎలాగైనఎలాంటిపనికిరానిఆప్రభుత్వభూములు రైతులకు చెందినవ ని ఆ రైతులకు కూడా తెలియకుండా పేద రైతుల పేరుతో నకిలీ పత్రాలుసృష్టించి,రెవిన్యూ అధికారులను లొంగభర్చుకుని వారికి ముడుపులు చెల్లించి ప్రభుత్వం నుండి రావలసిననష్టపరిహారాన్ని కాజేసే ప్రయత్నం చేస్తున్న కృష్ణమోహన్ రెడ్డితక్షణమేఆప్రయత్నున్ని విరమించి చిన్నోనిపల్లిరిజర్వాయర్ ద్వారా భూములు కోల్పోయిన ఆ గ్రామ ప్రజలకు (ఆర్ అండ్ ఆర్) సెంటర్లో 2013 చట్టం ప్రకారం మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించాలని విజయ్ కుమార్,డిమాండ్,చేశారు.జిల్లామంత్రిజూపల్లికృష్ణారావు మరియు స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి గురుశిస్యులకు ఇద్దరికీ గద్వాల ఇరిగేషన్ శాఖ అంటేఏటీఎంగా,మారిందనివిజయ్,కుమార్ ఆరోపించారు.జిల్లా కలెక్టర్ మరియు రెవెన్యూ అధికారులు ఇలాంటిఅవినీతిపనులు చేస్తే అడ్డదారిలో (244) ఎకరాలకు నష్టపరిహారం పేరుతో దోపిడీకి పాల్పడితే భవిష్యత్తులో జైలుకు వెళ్లడం ఖాయమని ఈసందర్భంగఅధికారులను విజయ్ కుమార్ హెచ్చరించారు. త్వరలోనేరాష్ట్రలోకాయుక్త మరియువిజిలెన్స్ అధికారులకు చీఫ్ సెక్రటరీ శాంతికుమారి కి, రెవెన్యు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ కి వ్రాతపూర్వకంగా బి ఆర్ ఎస్ పార్టీ తరుపున పిర్యాదు చేస్తామనీ డాక్టర్ విజయకుమార్ హెచ్చరించారు.ఈ సమావేశంలో మంద మల్లికార్జున్(అనంతపురం)బీచుపల్లి,బాలస్వామి,మల్దకల్,రాంకుమార్,సద్దలోనిపల్లి.రాము,దానం,రామకృష్ణతదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులకు,కార్యకర్తలకు ఆహ్వానం: ములుగు జిల్లా యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బానోత్ రవి చందర్

ప్రజా గొంతుక న్యూస్, ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్: కె అనిల్ కుమార్.



ములుగు అక్టోబర్ 21: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే ప్రకటించిన జిల్లా సంస్థల చైర్మన్ పదవిలో భాగంగా, ములుగు జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ పదవి నాకు రావడం సంతోషంగా ఉంది. జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ పదవి పొందిన సందర్భంగా, మంగళవారం రోజున ములుగు జిల్లా కేంద్రంలోని డి ఎల్ ఆర్. ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటలకు ఘనంగా ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మన ప్రియతమ నాయకురాలు రాష్ట్ర మంత్రి వర్యులు శ్రీమతి సీతక్క , పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ , గ్రంథాలయ సంస్థ స్టేట్ చైర్మన్ రియాజ్ , స్టేట్ సాప్ చైర్మన్ స్టేట్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేన రెడ్డి ,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ , యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దనసరి సూర్య గార్లు ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారు.ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా , మండల అనుబంధ సంఘాల నాయకులు,అన్ని మండలాల అధ్యక్షులు, జిల్లా,మండల యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మహిళ నాయకులు,మైనారిటీ సంఘాల నాయకులు, ఎస్టీ సెల్ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు,బీసీ సెల్ నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు ,కార్యకర్తలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని అలాగే మీ ఆశీస్సులు నా మీద ఎప్పటికీ ఉండాలని కోరుకుంటున్నాను.

# ఎన్.ఈ.పి అమలు చేయవద్దని జిల్లా అడిషనల్ కలెక్టర్ కి వినతి....ఏఐఎస్ఎఫ్ నాయకులు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :



అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) పెద్దపెల్లి జిల్లా సమితి ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా నూతన జాతీయ విద్యా విధానం 2020ను అమలు చేయ్యవద్దని పెద్దపెల్లి జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణ శ్రీ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ,, రాష్ట్రంలో నూతన జాతీయ విద్యావిధానం-2020 అమలు చేయడం ద్వారా యూజిసి నిధులు వస్తాయని, ప్రభుత్వం ఆలోచన చేస్తుందని, నేడు దేశంలో నూతన జాతీయ విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తిని దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన విమర్శించారు. యూనివర్శిటిలను మూడు, నాలుగు. రకాలుగా విభజన చేసి విద్యను కార్పోరేటీకరణ, ప్రైవేటీకరణ, కమర్షలైజేషన్, కాషాయికరణ చేస్తుందని, ఈ విధానాలు ప్రభుత్వ విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని,కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని, ఆర్.ఎస్.ఎస్ నేపథ్యం ఉన్న వారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని ఆయన అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం నిధులు కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు.నూతన విద్యావిధానం వల్ల విశ్వవిద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం, ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని ఆయన కోరారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందుపరచకుండా నూతన జాతీయ విద్యా విధానంలో పేదవారికి ఉచిత విద్యా లేనట్టేనని పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్ పదాలను, డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముష్కర్లకు తోత్తుగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్, హెడ్వార్గ్, వీర సావర్కర్ మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడంలో ఆంతర్యం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దేశ చరిత్రను, తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బిజెపి ముందుందని ఆయన అన్నారు. విభిన్న జాతులు కలిగిన వారు భారతదేశంలో ఉన్నారని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న దేశంలో ఒక కులాన్ని ఒక మతాన్ని ప్రోత్సహించే బిజెపి భారతదేశ చరిత్రను వక్రీకరిస్తున్నది తక్షణమే జాతీయ నూతన విద్యా విధానాన్ని ఉపసహరించుకోవాలని ఆయన హెచ్చరించారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ఆయన అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఆర్నకొండ సాయి ఆజాద్, గాజుల వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# సెక్యూరిటీ స్వామికి శాలువాతో సత్కారం...



ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి :

సెక్యూరిటీ గార్డు ని అభినందించిన సూపరింటెండెంట్ మరియు ఆర్ ఎం ఓ.పది రోజుల క్రితం మన కాష్ క్వాలిటీ దగ్గర తులంన్నర బంగారు గొలుసు పోగొట్టుకున్న అంతర్గం కి చెందిన మహిళ విషయం తెలుసుకున్న సెక్యూరిటీ కలవేని స్వామి సకాలంలో స్పందించి బంగారు గొలుసు వెతికి తిరిగి అప్పగించారు.పేషెంట్ మరియు వాళ్ళ బంధువులు సంతోషం తో కృతజ్ఞతలు తెలిపారు. విషయం తెలుసుకున్న సూపరిండెంట్ డా.శ్రీధర్ కలవెనీ స్వామి నీ శాలువాతో సత్కరించి చేసిన మంచి పనిని అభినందించారు.

# చిన్న కల్వలలో న్యాయ విజ్ఞాన సదస్సు



ప్రజా గొంతుక న్యూస్/సుల్తానాబాద్

మండల న్యాయ సేవాదికారా సంస్థ ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని చిన్నకల్వల గ్రామంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సుల్తానాబాద్ జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేష్ మాట్లాడుతూ ప్రతి మారుమూల గ్రామ ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందాలని, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో కుటుంబ తగాదాలు, ఆస్తి తగాదాలు కు సంబంధించి సుల్తానాబాద్ కోర్టులో న్యాయసేవాధికార సంస్థ ను సంప్రదించినట్లయితే తగు న్యాయ సహాయం అందిస్తామని అన్నారు. వరకట్నానికి అరికట్టాలని గ్రామ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు పడాల శ్రీరాములు ప్రధాన కార్యదర్శి జోగుల రమేష్, ఏజీపీ దూడం ఆంజనేయులు, లోక్ అదాలత్ సభ్యులు ఆలూరి శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ ఎరుకొండ రమేష్, గ్రామ కార్యదర్శి రణధీర్ లతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కు పుట్టినరోజు శుభాకాంక్షలు

# తెల్పిన కంగోజు బాల బ్రహ్మాచారి

కుత్బుల్లాపూర్ ప్రజా గొంతుక



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ పుట్టినరోజు సందర్భంగా మండల విశ్వకర్మ సంఘం అధ్యక్షులు కంగోజు బాల బ్రహ్మాచారి ఎమ్మెల్యే కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ టీం సభ్యులుప్రవీణ్, శ్రీనివాస్, రజిత, ప్రశాంతి, దీపిక, రాజు, డాక్టర్ మల్లేష్, వీరయ్య, పూలమని , సత్తయ్య, ఎమ్మెల్యే వివేకానంద కి శాల తో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# మార్కెట్ చైర్మన్ కు ఘన సన్మానం

## కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి ని కలిసిన మట్టి బాలరాజ్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం

జనగామ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారం సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్గా శివరాజ్ యాదవ్ ప్రమాణస్వీకారం చేయడంతో వారిని శాలువతో తుమ్మడపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కార్యకర్త ను గుర్తించి ఇంతటి పదవిని ఇచ్చిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా తమ్మడపల్లికాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు,దాసరి శ్రీనివాసరెడ్డి, జ్యోతి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ మట్టి బాలరాజు,యూత్ అధ్యక్షుడుదొమ్మ ట చందు ,ఉపాధ్యక్షుడు ,అబ్బసానీ లక్ష్మణ్,గోలకొండ నాగరాజుమేకల రమేష్,కుడుడుల విజయ్,సీనియర్ నాయకులు మూల రాజిరెడ్డి పాల్గొన్నారు



## ఉమ్మడి వరంగల్ నల్గొండ మరియు ఖమ్మం పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ని విజయోత్సవ సభలో భాగంగా మర్యాదపూర్వకంగా కలిసిన జనగాం జిల్లా తీన్మార్ మల్లన్న టీం సభ్యులు



ప్రజా గొంతుక డెస్క్